సాక్షి
బాపట్ల
బుధవారం । 3 । ఏప్రిల్ । 2024



పోలీసు కవాతు

క్రోసూరు: మండలంలోని పారుపల్లి, పీసపాడు గ్రామాల్లో మంగళవారం సీఐ మంగారావు ఆధ్వర్యంలో పోలీసు కవాతు నిర్వహించారు.



ఘనంగా హరిద్ర శృంగారార్చన

పిట్టలవానిపాలెం: చందోలులో ఉన్న బగళాముఖి అమ్మవారి దేవాలయంలో మంగళవారం హరిద్ర శృంగారార్చన నిర్వహించారు. బండ్లమ్మను మహా గౌరీదేవిగా అలంకరించారు.

రంజాన్ వేళలు

	ఇఫ్తార్ (బుధ)	సహరి (గురు)
బాపట్ల	6.26	4.44
గుంటూరు	6.26	4.44
నరసరావుపేట	6.28	4.46

న్యూస్‌రీల్

ఏలూరు ఐజీకి గుంటూరు బాధ్యతలు

పట్నంబజారు: ఏలూరు ఐజీ జీవీజీ అశోక్‌కుమార్‌కు గుంటూరు రేంజ్ అదనపు బాధ్యతలు అప్పజెపుతూ ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రధానకార్యదర్శి కేఎస్ జవహర్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. గుంటూరు ఐజీ జీ.పాలరాజును ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు బదిలీ చేసి, డీజీపీ కార్యాలయంలో రిపోర్టు చేయాలని ఆదేశించారు. ఈ మేరకు అశోక్‌కుమార్ అదనపు బాధ్యతలు చేపట్టనున్నారు.

హర్షవర్ధన్‌కు అరుదైన గౌరవం



గుంటూరు వెస్ట్ (క్రీడలు): మాజీ భారత జట్టు క్రీడాకారుడు, ఆంధ్రప్రదేశ్ హాకీ ప్రధానకార్యదర్శి హర్షవర్ధన్‌కు అరుదైన గౌరవం దక్కింది. ఆయనను హాకీ ఇండియా ఢిల్లీలో 'ఇంటర్నేషనల్ అంపైర్స్ మేనేజర్' అవార్డుతో సత్కరించింది. అవార్డుతోపాటు రూ.2.5 లక్షల నగదు బహుమతిని అందజేశారు. ఆంధ్రా నుంచి ఈ అవార్డు అందుకున్న తొలి వ్యక్తి ఆయనే కావడం గమనార్హం. సోమవారం ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో హాకీకి విశేష సేవలందించిన వారికి దక్కే గౌరవాన్ని హర్షవర్ధన్ దక్కించుకోవడం చాలా సంతోషమని ఆయన సతీమణి డబుల్ ఒలింపియన్ సత్తిగీత సంతోషం వ్యక్తం చేశారు. హర్షవర్ధన్ స్వస్థలం గుంటూరు జిల్లానే. జాతీయ, అంతర్జాతీయ హాకీ పోటీలకు ఆయన అంపైర్‌గా వ్యవహరిస్తున్నారు. అంతేకాకుండా రాష్ట్రంలో హాకీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తున్నారు. జిల్లా క్రీడాభివృద్ధి అధికారి జి.వెంకటేశ్వరరావుతోపాటు హాకీ క్రీడాకారులు అభినందనలు తెలిపారు.

యార్డులో 1,12,064 బస్తాల మిర్చి

కొరిటెపాడు(గుంటూరు): గుంటూరు మార్కెట్ యార్డుకు మంగళవారం 1,12,064 మిర్చి బస్తాలు రాగా, గత నిల్వలతో కలిపి ఈ-నామ్ విధానం ద్వారా 1,08,718 బస్తాలు అమ్మకాలు జరిగాయి. నాన్ ఏసీ కామన్ రకం 334, నంబర్-5, 273, 341, 4884, సూపర్-10 రకాల మిర్చి సగటు ధర రూ.8,000 నుంచి రూ. 19,000 వరకు పలికింది. నాన్ ఏసీ ప్రత్యేక రకం తేజ, బాడిగ, దేవనూరు డీలక్స్ రకాల మిర్చి సగటు ధర రూ.8,000 నుంచి 20,200 వరకు లభించింది. తాలు రకం మిర్చికి రూ.5,000 నుంచి రూ.12,000 వరకు ధర పలికింది. అమ్మకాలు ముగిసే సమయానికి యార్డులో ఇంకా 83,228 బస్తాల మిర్చి నిల్వ ఉన్నట్లు యార్డు ఇన్‌చార్జి కార్యదర్శి కాకుమాను శ్రీనివాసరావు తెలిపారు.

చెక్‌పోస్టుల వద్ద కట్టుదిట్ట భద్రత

బాపట్లటౌన్: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా చెక్‌పోస్టుల వద్ద కట్టుదిట్టమైన భద్రత చర్యలు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ వకుల్‌జిందాల్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 12 చెక్‌పోస్టులు చేసి పోలీస్ సిబ్బంది 24/7 విధులు నిర్వహించే విధంగా చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. ఇప్పటి వరకు రూ.4,63,65,316 విలువ చేసే నగదు, గంజాయి, అక్రమ మద్యాన్ని సీజ్ చేశామన్నారు. అక్రమ మద్యం, నగదు, ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే వస్తువులు, బహుమతులను వివిధ రూపాలలో అక్రమ రవాణా చేసే అవకాశం ఉంటుంది కనుక ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని ఆ ప్రకటనలో కోరారు.

పార్థసారథి అలంకారంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీవారు



మంగళగిరి: నగరంలో వేంచేసి ఉన్న లక్ష్మీనృసింహస్వామి వారు ఆస్థాన అలంకారోత్సవాలలో భాగంగా మంగళవారం రాత్రి పార్థసారథి అలంకారంలో దర్శనమిచ్చారు. భక్తులు పెద్ద సంఖ్యలో స్వామి వారిని దర్శించుకోగా ఉత్సవాన్ని ఆలయ ఈవో ఏ రామకోటిరెడ్డి పర్యవేక్షించారు.

వడగాడ్పులపై అప్రమత్తం

- ప్రాణ నష్టం లేకుండా చర్యలు
- జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషా



సమావేశంలో అధికారులతో సమీక్ష చేస్తున్న జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషా

బాపట్ల: వేసవిలో పగటి ఉష్ణోగ్రతలు పెరుగుతున్న దృష్ట్యా వడ గాడ్పులకు ప్రాణనష్టం వాటిల్లకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఆదేశించారు. వేసవిలో తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ పట్టణాలు, మండల కేంద్రాలు, ఆయా గ్రామాలలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరారు. వడదెబ్బ తగలకుండా ప్రజలు ముందస్తుగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని సూచించారు. వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందికి ఎన్నికల విధుల నుంచి మినహాయింపు ఇచ్చిన దృష్ట్యా విస్తృత ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ప్రస్తుతం వేసవిలో పగటి ఉష్ణోగ్రత 47 నుంచి 48.3 డిగ్రీల వరకు నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన విషయాన్ని ఈ సందర్భంగా సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. ఈ నేపథ్యంలో ప్రజలకు తాగునీరు అందుబాటులో ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ముఖ్యంగా 70 నుంచి 80 సంవత్సరాలు దాటిన వారి ఆరోగ్య పరిస్థితిని గమనించాల్సి ఉందని వివరించారు. వృద్ధులు తీసుకునే ఆహారంలో ద్రవపదార్థాలు అధికంగా ఉండేలా వారి కుటుంబాకులకు అవగాహన కల్పించాలని సూచించారు. వడగాడ్పులు పెరిగితే పశువులు, గేదెలు, పక్షులు, జంతువులు మృతి చెందే అవకాశం ఉందని, మరణాల నివారణపై చర్యలు తీసుకోవాలన్నారు.

ఉపాధి పనులు ప్రాంతాల్లో..

ఉపాధి పనులు జరిగే ప్రాంతాలలో అధికారులు టెంట్, తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా తెలిపారు. అత్యవసర పరిస్థితుల కోసం ప్రస్తుతం జిల్లాలో 70 వేల ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఉండగా మరో రెండు లక్షలు ప్యాకెట్లు సిద్ధం చేసుకోవాలన్నారు. ఉపాధి హామీ పనులు ఉదయం 6 నుంచి పదిన్నర గంటలకు పూర్తయ్యేలా చూడాలన్నారు.

సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులు నింపాలి..

కృష్ణా పశ్చిమ డెల్టాకు విడుదల చేయనున్న నీటితో జిల్లాలోని సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులన్నీ నింపాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రస్తుతం విడుదలైన నీరు కాలువల ద్వారా జిల్లాకు చేరుతుందని చెప్పారు. కేవలం తాగునీటి అవసరాల కొరకు విడుదలయ్యే నీటిని వ్యవసాయానికి, చేపల చెరువులకు వినియోగించరాదని హెచ్చరించారు. తాగునీటి అవసరాలకు గాకుండా నీటి చౌర్యానికి పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. దిగువ ప్రాంతాలలోని తాగునీటి చెరువులకు నీరందేలా అధికారులు పర్యవేక్షించాలని పేర్కొన్నారు. లస్కర్లు రెండు రోజుల్లో విధులకు హాజరవ్వాలన్నారు. గ్రామాలలో చెడిపోయిన చేతి పంపులు, బోర్లన్నింటిని యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పశువులకు గ్రామాలలో ఉన్న 310 నీటి కుంటలను నీటితో నింపాలని ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయతీ శాఖ అధికారులను ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాలలో పక్షుల కొరకు ప్రత్యేకంగా నీటితొట్లు ఏర్పాటు చేయాలన్నారు. పట్టణంలో సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌ల ఏర్పాటు, నిల్వ సామర్థ్యం పెరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్.సత్తిబాబు, బాపట్ల, చీరాల, రేపల్లె ఆర్డీఓలు జి.రవీందర్, జి.సూర్యనారాయణరెడ్డి, హెలా షారోన్, వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఎస్.విజయమ్మ పాల్గొన్నారు.

ఓటు నమోదు, బదిలీ కోసం దరఖాస్తులు

జాయింట్ కలెక్టర్ శ్రీధర్

బాపట్ల: నూతన ఓటర్ల నమోదు, ఓటు బదిలీ కోసం ఈనెల 15వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చు అని జాయింట్ కలెక్టర్, బాపట్ల అసెంబ్లీ నియోజకవర్గ ఆర్వో సి.హెచ్.శ్రీధర్ తెలిపారు. బాపట్ల తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో జేసీ మాట్లాడారు. బాపట్ల అసెంబ్లీ నియోజకవర్గంలో 1,89,707 మంది ఓటర్లు ఉన్నారని అందులో 92, 182 మంది పురుషులు, 97, 517 మంది మహిళా ఓటర్లు ఉన్నారన్నారు. ఇంకా ఎవరైన అర్హత ఉండి ఓటు హక్కు పొందనివారు ఉంటే దరఖాస్తు చేసుకోవాలని కోరారు. నియోజకవర్గంలో 80 సంవత్సరాలు పైబడిన వారు 1,400 మంది, దివ్యాంగులు 2,488 మంది ఉన్నారన్నారు. 18 సెక్టార్ ఆఫీసర్లు, 288 మంది బీఎల్వోలు పనిచేస్తున్నారన్నారు. వృద్ధులు, దివ్యాంగులకు హోమ్ ఓటింగ్ కల్పించేందుకు 13డీ ఫారం పూర్తి చేసి బీఎల్ఓల ద్వారా తనకు సమర్పించాల్సి ఉంటుందని చెప్పారు. ఓటరు మాత్రమే ఈ విధంగా దరఖాస్తు చేయాలన్నారు. దరఖాస్తు చేస్తుకున్న వారి ఇంటి వద్దకెళ్లి ఓటు తీసుకోవటం జరుగుతుందని వివరించారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 1,266 సర్వీసు ఓట్లు ఉన్నాయని ఎలక్ట్రానిక్ మాధ్యమం ద్వారా ఓటు తీసుకునే అవకాశం కల్పిస్తున్నామని పేర్కొన్నారు. సమాచారం కొరకు టోల్‌ఫ్రీ నంబరు 08643-297233లో సంప్రదించాలని చెప్పారు.



గ్రామంలో సమస్యలు తెలుసుకుంటున్న అద్దంకి అసెంబ్లీ అభ్యర్థి పానెం చిన హనిమిరెడ్డి

హామీలన్నీ అమలు ఘనత

సీఎం వైఎస్ జగన్‌దే

- అద్దంకి అసెంబ్లీ అభ్యర్థి చిన హనిమిరెడ్డి
- కుర్రావానిపాలెం, తూర్పుపాలెంలలో జోరుగా ఎన్నికల ప్రచారం

మేదరమెట్ల(అద్దంకి రూరల్): కుల, మత పార్టీలకు అతీతంగా ఇచ్చిన హామీలన్నీ అమలు ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనని అద్దంకి వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి పానెం చిన హనిమిరెడ్డి పేర్కొన్నారు. కొరిశపాడు మండలంలోని కుర్రావానిపాలెం, తూర్పుపాలెం గ్రామాల్లో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా హనిమిరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగనన్న ఇచ్చిన హామీలు నెరవేర్చారన్నారు. 14 సంవత్సరాల పాటు ముఖ్యమంత్రిగా పనిచేశానని గొప్పలు చెప్పుకునే చంద్రబాబు ఇచ్చిన 600 హామీల్లో ఓ ఒక్కటి అమలు చేయలేక పోయి మేనిఫెస్టోను వెబ్‌సైట్ నుంచి తొలగించారని ఎద్దేవా చేశారు. సంక్షేమ పథకాలు, పింఛన్‌లు, రేషన్ ఇంటికి వచ్చి అందించే జగనన్న ప్రభుత్వం కావాలో.. జన్మభూమి కమిటీలతో ఎదరు చూసే ప్రభుత్వం కావాలో ఒక్కసారి ఆలోచించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఒంటరిగా గెలవలేని బాబు జనసేన, బీజేపీతో పొత్తు పెట్టుకుని మరోసారి మోసం చేసేందుకు ప్రజల వద్దకు వస్తున్నారని చెప్పారు. తాను అద్దంకి నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, ఏ సమస్య అయినా నేరుగా తమను చెబితే పరిష్కరిస్తానన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థిగా నందిగం సురేష్, అద్దంకి అసెంబ్లీ అభ్యర్థిగా తనకు, రెండు సార్లు బటన్ నొక్కి ఆశీర్వదించాలని కోరారు. రెండు గ్రామాల్లో హనిమిరెడ్డికి ప్రజలు బ్రహ్మరథం పట్టి స్వాగతం పలికారు. ఇంటింటా తిరుగుతూ ప్రతి ఒక్కరికి ఆప్యాయంగా పలకరిస్తూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పింఛన్ సొమ్మును ఇంటికి తీసుకువచ్చే వలంటీర్లపై విషం చిమ్ముతున్న చంద్రబాబు, పవన్ కల్యాణ్‌లపై అవ్వాతాతలు ఆగ్రహం వ్యక్తం చేసి, తమ ఓటు జగనన్నకే వేస్తామని హనిమిరెడ్డికి తెలిపారు.

వైఎస్ జగన్‌ను మళ్లీ సీఎంగా చేసుకుందాం

- వేమూరు ఎమ్మెల్యే అభ్యర్థి వరికూటి
- దుండిపాలెంలో ఎన్నికల ప్రచారం



చుండూరు మండలం దుండిపాలెంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి వరికూటి

చుండూరు(వేమూరు): ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మరోసారి అధికారంలోకి వస్తేనే పేదలకు మంచి జరుగుతుందని వైఎస్సార్ సీపీ వేమూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి వరికూటి అశోక్‌బాబు అన్నారు. చుండూరు మండలం దుండిపాలెంలో ఎన్నికల ప్రచారం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అశోక్ బాబు మాట్లాడుతూ పేదలపై చంద్రబాబు కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కొనసాగింపే తమ ధ్యేయమని పేర్కొన్నారు. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఎన్ని కుట్రలు పన్నినా తమ విజయాన్ని ఆపలేరని చెప్పారు. కూటమికి ప్రజల్లో విశ్వసనీయత లేదన్నారు. ఇచ్చిన హామీలను నిలబెట్టిన సీఎం వైఎస్ జగన్‌కు పట్టం కట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని వివరించారు. ప్రజలందరూ వైఎస్ జగన్‌కు బాసటగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. తొలుత గడప గడపకు వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కారుమూరు వెంకటరెడ్డి, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి వరికూటి అమృతపాణి, సర్పంచి భగవద్గీత, ఎంపీపీ జాలాది రూబెన్, జెడ్పీటీసీ సభ్యురాలు దాట్ల సౌజన్య, పార్టీ మండల కన్వీనర్ అన్నపురెడ్డి రఘురామిరెడ్డి, వైఎస్సార్ సీపీ వివిధ విభాగాల నేతలు గాదె శిరామకృష్ణారెడ్డి, ఉయ్యూరి అప్పిరెడ్డి, కొండా శివప్రసాద్‌రెడ్డి, దాది వెంకట సుబ్బారావు, అన్నపురెడ్డి వీరారెడ్డి, సాంబిరెడ్డి, విజయభాస్కర్ రెడ్డి, డాన్‌బాస్కో పాల్గొన్నారు.

రూ.20.90 లక్షలు స్వాధీనం



యదవూరులో స్వాధీనం చేసుకున్న నగదుతో అధికారులు

వేమూరు: మండలంలోని యడవూరు చెక్‌పోస్టు వద్ద తనిఖీల్లో రూ.20.90 లక్షలను పోలీసులు మంగళవారం స్వాధీనం చేసుకున్నారు. దామెర్ల రమేష్‌బాబు తెనాలి నుంచి కొల్లూరు కారులో వెళ్తుండగా పోలీసులు తనిఖీ చేశారు. అతడి వద్ద కారులో నగదు దొరికింది. ఆధారాలు చూపకపోవడంతో ఎన్నికల నిబంధనల మేరకు స్వాధీనం చేసుకున్నట్లు సీఐ రామకృష్ణ తెలిపారు. తనిఖీల్లో ఎంపీడీఓ కార్యాలయ సూపరింటెండెంట్ అనూరాధ, ఏఎస్ దానయ్య పాల్గొన్నారు.

టోల్ ప్లాజా వద్ద రూ.3.20 లక్షలు...

చినగంజాం: చినగంజాం- ఉప్పుగుండూరు మధ్య జాతీయ రహదారిపై టోల్ ప్లాజా వద్ద ఏర్పాటు పోలీసులు మంగళవారం రూ.3.20 నగదు స్వాధీనం చేసుకున్నారు. ఎస్ఐ ఎం.శ్రీనివాసరావు తెలిపిన వివరాలు... ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం ఇన్‌చార్జి కాలేషా తన బృందంతో చెక్ పోస్టు వద్ద తనిఖీలు నిర్వహించారు. తెలుపు రంగు బొలెరో వాహనం వెళ్తుండగా ఆపి తనిఖీ చేశారు. వాహనంలో డ్రైవర్ షేక్ బషు, మరో వ్యక్తి దామచర్ల రాజేష్ ఉన్నారు. కారును తనిఖీ చేస్తున్న సమయంలో వారికి డ్యాష్ బోర్డులో నల్లటి కవరులో రూ.3.20 లక్షలు ఉన్నట్లు గుర్తించారు. జీడిపప్పు అమ్మిన రశీదు పుస్తకంలో 10 రశీదులు ఉన్నట్లు గుర్తించారు. నగదును సీజ్ చేసి జిల్లా విజిలెన్స్ కమిటీకి అప్పగించినట్లు ఎస్ఐ తెలిపారు. దానికి సంబంధించిన రశీదులు చూపించి నగదు విడిపించుకునేందుకు వారికి అవకాశం ఉందన్నారు. తనిఖీల్లో ఎస్ఐ ఎం.శ్రీనివాసరావు, ఎం.ముస్తాఫా, డీ శ్రీనివాసరావు, పీ హేమసుందర్, టీ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

పాఠశాలల్లో వాటర్ బెల్స్

నేటి నుంచి అన్ని పాఠశాలల్లో అమలుకు ఆదేశాలు

గుంటూరు ఎడ్యుకేషన్: పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో పాఠశాలల్లో విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు విద్యాశాఖ ముందస్తు జాగ్రత్తలు చేపట్టింది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో గతేడాదితో పోల్చితే ప్రస్తుతం రెండు, మూడు డిగ్రీలు అధికంగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్న దృష్ట్యా, నిర్దిష్ట సమయానికి తాగునీటిని తాగే విధంగా వాటర్ బెల్ అనే విధానాన్ని తీసుకువచ్చినట్లు గుంటూరు జిల్లా విద్యాశాఖాధికారి పి.శైలజ మంగళవారం తెలిపారు. బుధవారం నుంచి వాటర్ బెల్స్‌ను అమల్లోకి తేవాలని ఆయా పాఠశాలల హెచ్ఎంలు, ప్రిన్సిపాల్స్‌ను ఆదేశించారు. విద్యార్థులు నీటిని తాగేందుకు వీలుగా రోజులో మూడుసార్లు వాటర్ బెల్ మోగించాలన్నారు. ఉదయం 8.45 గంటలకు, 10.05 గంటలకు, తిరిగి 11.50 గంటలకు వాటర్ బెల్ మోగించే విధంగా చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. డీ-హైడ్రేషన్‌కు గురి కాకుండా ఉండేందుకు పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఎస్.సురేష్‌కుమార్ ఉత్తర్వులు విడుదల చేశారని చెప్పారు.

వాణిజ్య దృష్టితో వ్యవసాయం చేయాలి

ఐసీఏఆర్ డెప్యూటీ డైరెక్టర్ జనరల్ ఆర్.సి.అగర్వాల్



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఆర్.సి.అగర్వాల్

బాపట్ల: వాణిజ్య దృష్టితో వ్యవసాయం చేసేట్లుగా రైతులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చర్ రీసెర్చ్(ఐసీఏఆర్, వ్యవసాయ విద్య) డెప్యూటీ డైరెక్టర్ జనరల్ ఆర్.సి.అగర్వాల్ అన్నారు. స్థానిక వ్యవసాయ కళాశాలలో జాతీయ స్థాయి శాస్త్ర సాంకేతిక సదస్సు మంగళవారం ప్రారంభించారు. అగర్వాల్ మాట్లాడుతూ భారతదేశంలో 80 శాతం వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నట్లు చెప్పారు. మనం ఆహార భద్రత, పోషకాహారంపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. భవిష్యత్ వ్యవసాయం, వ్యవసాయ శాస్త్ర సాంకేతిక రంగాల ఆధారంగా నూతన సాంకేతిక పరిజ్ఞానం ఆవిష్కరణ దిశగా రైతుల ఆర్థిక స్థితి గతులను మెరుగుపరచడం అనే అంశంపై జరుగుతున్న ఈ సదస్సు చాలా ఘనమైనదని ఈ ఒకే ఒక్క అంశంపై అనేక సదస్సులు నిర్వహించవచ్చని అభిప్రాయపడ్డారు. భారత వ్యవసాయ పరిశోధన మండలి వారి సంస్థాగత అభివృద్ధి పథకం ద్వారా దేశంలోని 76 వ్యవసాయ విశ్వ విద్యాలయాల నుంచి 2,900 మంది విద్యార్థులు, 1400 మంది అధ్యాపకులను ఎంపిక చేసి, వివిధ దేశాలలో నూతన వ్యవసాయ ఆవిష్కరణల సందర్శన మరియు శిక్షణ నిమిత్తం పంపించడం జరిగిందని వివరించారు. దీనికోసం రూ.26 కోట్లు ఖర్చు చేసినట్లు చెప్పారు. తద్వారా లభించిన ప్రగతిని ప్రపంచ బ్యాంకు అభినందించిందని తెలిపారు. కృషికోష్ వెబ్‌సైట్‌లో ప్రచురించబడిన పరిశోధన పత్రాల ఆధారంగా నూతన ఆవిష్కరణలు రూపొందిస్తున్నామని తెలిపారు.

వాతావరణంపై ఆధారపడటం వలన సంక్షోభం

సదస్సుకు అధ్యక్షత వహించిన విశ్వ విద్యాలయ ఉపకులపతి డాక్టర్ ఆర్.శారద జయలక్ష్మీదేవి మాట్లాడుతూ వాతావరణంపై ఆధార పడటం వలన వ్యవసాయ రంగం అనేక సంక్షోభాలను ఎదుర్కొంటుందని తెలిపారు. స్నాతకోత్తర వ్యవసాయ విద్యార్థులు తమ ఆవిష్కరణల ద్వారా రైతుల సంక్షేమం కోసం పాటుపడాలని కోరారు. కృత్రిమ మేధను రైతుల స్థాయికి చేర్చాలని, వ్యవసాయంలో విలువ ఆధారిత పరిశోధనలపై దృష్టి సారించాలని సూచించారు. వ్యవసాయంలో జీవ సాంకేతిక పురోభివృద్ధి అనే అంశంపై కీలకోపన్యాసం చేసిన సెంట్రల్ టుబాకో రీసెర్చ్ ఇనిస్టూట్యూట్ డైరెక్టర్ డాక్టర్ ఎం.శేషు మాధవ్ మాట్లాడారు. భారత దేశ ఆదాయంలో వ్యవసాయానిదే ప్రధాన పాత్ర అని, వ్యవసాయ ఉత్పత్తిలో 75 శాతానికి పైగా సన్నకారు రైతులు ద్వారా చేకూరుతుందని వివరించారు. విశ్వ విశ్వవిద్యాలయ పీజీ డీన్ డాక్టర్ ఏవీ రమణ మాట్లాడుతూ ఇటివంటి జాతీయ సదస్సులలో పాల్గొనడం వలన విద్యార్థులకు భావ వ్యక్తీకరణ నైపుణ్యం పెంపొందుతుందని, ఆత్మ విశ్వాసం, వ్యవసాయ పరిజ్ఞానం పెరుగుతాయన్నారు. గౌరవ అతిథి నాబార్డ్ చీఫ్ జనరల్ మేనేజర్ ఎం.ఆర్. గోపాల్ మాట్లాడుతూ వాతావరణ మార్పుల దృష్ట్యా 2030 నాటికి ఆహార ధాన్యాల ఉత్పత్తిని పెంచడం పెద్ద సవాల్ అని హెచ్చరించారు. కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇటువంటి జాతీయ సదస్సులు నిర్వహించే అతి కొద్ది వ్యవసాయ విశ్వవిద్యాలయాలలో ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఒకటని, ఇప్పటి వరకు ఏడు సదస్సులు నిర్వహించినట్లు తెలిపారు. ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ డి.సాయి రామ్‌కుమార్ పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక



బాపట్ల: గ్రామాల అభివృద్ధికి వైఎస్సార్ సీపీ ప్రత్యేక ప్రణాళిక తో ముందుకెళ్లినట్లు ఎమ్మెల్యే కోన రఘుపతి పేర్కొన్నారు. ఈస్ట్ బాపట్ల, పిన్నిబోయినవారిపాలెంలో ఎన్నికల ప్రచార మంగళవారం చేపట్టారు. ఇంటింటికి వెళ్లి ప్రచారం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకున్నామని చెప్పారు. సంక్షేమ, అభివృద్ధి ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనని వివరించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కోకి రాఘవరెడ్డి, నాయకులు నరేన్, మోర్ల సముద్రాల గౌడ్ పాల్గొన్నారు.

జగనన్నతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

- ఎమ్మెల్యే అభ్యర్థి వెంకటేష్
- తోటవారిపాలెంలో ఆత్మీయ సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న అసెంబ్లీ అభ్యర్థి కరణం వెంకటేష్

చీరాల టౌన్: సమస్యలతో సతమవుతున్న రాష్ట్రాన్ని గాడిలో పెట్టి రాష్ట్రాభివృద్ధితో పాటుగా రాష్ట్ర ప్రజల సంక్షేమానికి అధిక ప్రాధాన్యమిచ్చిన వైఎస్సార్ సీపీని మళ్లీ అధికారంతోకి తీసుకువచ్చేందుకు అందరూ సైనికుల్లా పనిచేయాలని పార్టీ అసెంబ్లీ అభ్యర్థి కరణం వెంకటేష్ పిలుపునిచ్చారు. మండలంలోని తోటవారిపాలెంలో నాయకులు, ప్రజలతో ఆత్మీయ సమావేశం మంగళవారం రాత్రి నిర్వహించారు. తొలుత పోలేరమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ ఐదేళ్లలో చీరాల నియోజకవర్గంతో పాటుగా రాష్ట్రంలోని అన్నీ ప్రాంతాలను అభివృద్ధి పథంలో నడిపించడంతో పాటుగా ప్రజల సంక్షేమానికి బృహత్తర పథకాలు అందించిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎంని చేసుకుందామని పిలుపునిచ్చారు. అసెంబ్లీ అభ్యర్థిగా తనకు, పార్లమెంట్ అభ్యర్థిగా ఎంపీ నందిగం సురేష్‌కు ఫ్యాన్ గుర్తుపై ఓట్లేసి గెలిపించాలని కోరారు. తోటవారిపాలెంలో గత పాలకులు విస్మరించినప్పటికి శాశ్వతంగా అభివృద్ధి పనులతో పాటుగా పెండింగ్ పనులను పూర్తి చేశామని వివరించారు. ప్రతిపక్ష పార్టీలు ఇచ్చే ఆచరణ కాని హామీలను పట్టించుకోకుండా వైఎస్సార్ సీపీకి, సీఎం జగనన్నకు అందరు సంపూర్ణ మద్దతివ్వాలని కోరారు. దీంతో గ్రామస్తులు అందరు తమకు అన్నీ విధాలుగా అండగా నిలుస్తున్న వెంకటేష్ గెలుపునకు తమవంతుగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కార్పొరేషన్ డైరెక్టర్ జి.శ్రీనివాసరావు, పార్టీ మండల అధ్యక్షుడు అంకాళరెడ్డి, నాయకులు శివపార్వతి, కోటేశ్వరరావు, శీలం వెంకటేశ్వరమ్మ, డి.అబ్రహం, సాంబశివరావు, రాములు, లక్ష్మీపతి, సాంబయ్య, సాంబయ్య, వెంకటరావు, సుబ్బారావు, మంగమ్మ, చిరంజీవి పాల్గొన్నారు.

క్లుప్తంగా

పాము కాటుతో బాలిక మృతి


దుర్గా భవాని (ఫైల్)

పిట్టలవానిపాలెం: పాము కాటుతో బాలిక మృతి చెందిన ఘటన మండలంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు.. మండలం ఖాజీపాలెం శివారు ఎస్టీ కాలనీకి చెందిన మచ్చ మురళీ, కామేశ్వమ్మ దంపతులకు ముగ్గురు సంతానం. పెద్ద కుమార్తె దుర్గాభవాని(12) ఖాజీపాలెం మంతెన సుబ్బరాజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆరో తరగతి చదువుతోంది. దుర్గా భవాని మంగళవారం ఉదయం ఆరు గంటల సమయంలో టిఫిన్ చేయడానికి బీరువాలో డబ్బులు తీసుకునేందుకు బీరువాను తెరిచింది. బీరువా కింద నుంచి తెల్ల త్రాచు పాము దుర్గా భవానీని కాటు వేసింది. ఏదో పురుగు కుట్టింది అనుకుని ఎవరికీ ఈ విషయం చెప్పలేదు. ఉదయం 8 గంటల సమయంలో తల తిరుగుతుందని స్నేహితులతో చెప్పడంతో బాలికను తల్లిదండ్రుల వద్దకు తీసుకెళ్లారు. కాలిపై ఉన్న గాట్లు చూసి పాము కరిచింది అని గ్రహించిన వారు పిట్టలవానిపాలెం సామాజిక ఆరోగ్యకేంద్రానికి తీసుకెళ్లారు. అక్కడ నుంచి తెనాలి ఏరియా వైద్యశాలకు తరలించారు. మార్గ మధ్యంలోనె దుర్గా భవాని మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. స్థానికులు ఇంటి లోపల నాపరాయిని తొలగించి చూడడంతో ఆశ్చర్యానికి గురయ్యారు. తెల్లత్రాచు పాము అనవాళ్లు కనిపించాయి. నాపరాయి కింద సుమారు ఏడాది కాలంగా పాము కుబుసం విడుస్తున్నట్లుగా గుర్తించారు.

కార్పొరేట్‌లకు కొమ్ముకాసేది చంద్రబాబే

- ప్రజలు ఆలోచించి ఓటు వేయాలి
- ఎంపీ సురేష్, అసెంబ్లీ అభ్యర్థి బాలాజీ పిలుపు
- వలపర్లలో ఎన్నికల ప్రచారం


ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని అభ్యర్థిస్తున్న ఎంపీ సురేష్, అసెంబ్లీ అభ్యర్థి బాలాజీ

మార్టూరు: రాష్ట్రంలో మెజారిటీ శాతంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీల సంక్షేమానికి దోహదపడే ప్రభుత్వమా..? లేక కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాసే ప్రభుత్వమా ? ఏది కావాలో ఆలోచించుకుని ప్రజలు నిర్ణయం తీసుకునే సమయం వచ్చిందని బాపట్ల ఎంపీ నందిగం సురేష్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని వలపర్లలో ఎంపీ నందిగం సురేష్, నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి యడం బాలాజీ, చీరాల మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఎంపీ సురేష్ మాట్లాడుతూ బడ్జెట్ లోనూ అధికారంలోనూ సింహభాగం దళిత, మైనారిటీ వెనుకబడిన వర్గాలకు అప్పగించిన వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనకు ప్రజలు మరోసారి ఓటు వేసి పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. పెన్షన్ల పంపిణీకి వలంటీర్లను దూరం చేసి గుండెలాగుతున్న వృద్ధుల ఉసురు చంద్రబాబుకు తగులుతుందన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి యడం బాలాజీ మాట్లాడుతూ ఐదేళ్ల కాలంలో వలపర్ల గ్రామానికి రెండు సచివాలయాల పరిధిలో సుమారు రూ.50 కోట్లు అర్హులైన లబ్ధిదారులకు పలు సంక్షేమ పథకాల రూపంలో బ్యాంకు ఖాతాలలో నేరుగా అవినీతికి తావు లేకుండా నేరుగా జమ చేశామన్నారు. లబ్ధి పొందిన ప్రతి ఒక్కరూ తనకూ ఎంపీ అభ్యర్థి సురేష్‌కు ఓటు వేసి అండగా నిలవాలని కోరారు. చీరాల మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు మాట్లాడుతూ బాబు హయాంలో అసమర్థ నిర్ణయాల కారణంగా చేనేత రంగం కుదేలై దిక్కుతోచని స్థితిలో ఉన్న నేత కార్మికులకు సంవత్సరానికి రూ.24 వేలు నేతన్న నేస్తం రూపంలో అందించి జవసత్వాలు కల్పించిన సీఎం జగన్‌కు రాష్ట్రంలోని చేనేతలంతా అండగా ఉందామని పిలుపునిచ్చారు. బాపట్ల పార్లమెంట్ అభ్యర్థిగా నందిగం సురేష్‌కు పర్చూరు నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థిగా యడం బాలాజీకి వచ్చే ఎన్నికలలో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని నాయకులు పిలుపునిచ్చారు.

కార్యకర్తలలో జోష్..

ఎన్నికల ప్రచారం కొరకు వలపర్ల వచ్చిన ఎంపీ నందిగం సురేష్, అభ్యర్థి యడం బాలాజీ, చేనేత నాయకులు జంజనం శ్రీనివాసరావు రాకతో కార్యకర్తల్లో నూతన ఉత్సాహం వెల్లివిరిసింది. స్థానిక సినిమా హాలు సెంటరు చేనేత కాలనీ, ఎస్ కాలనీలోని ఇంటింటికీ నాయకులు తిరుగుతూ ఫ్యాను గుర్తుకు ఓటు వేసి అభ్యర్థులను గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో పర్చూరు నియోజకవర్గంలోని ఆరు మండలాల నాయకులు మార్టూరు మండల వలపర్ల గ్రామ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పార్టీల అభ్యర్థులు ఎన్నికల నియమావళి పాటించాలి

ఈఆర్వో, ఆర్డీఓ హెలా షారోన్


మాట్లాడుతున్న ఆర్డీఓ హెలా షారోన్

రేపల్లె రూరల్: రాజకీయ పార్టీల అభ్యర్థులు ఎన్నికల నియమావళి విధి విధానాలను తప్పనిసరిగా పాటించాలని ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్, ఆర్డీఓ హెలా షారోన్ అన్నారు. స్థానిక కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ కోడ్ అమల్లో ఉన్నందున రాజకీయ పార్టీ అభ్యర్థుల కదలికలపై ప్రత్యేక బృందాలు నిఘా ఉంచినట్లు చెప్పారు. అభ్యర్థుల ప్రచారాలలో భాగంగా నిర్వహించే ర్యాలీలు, రోడ్‌షోలకు తప్పనిసరిగా అనుమతిని పొందాలని కోరారు. బహిరంగ సభల్లో ప్రచారంలో వినియోగించే లౌడ్ స్పీకర్‌లకు అనుమతులు ఉండాలన్నారు. బైక్ ర్యాలీలో పది కంటే ఎక్కువ వినియోగించరాదని పేర్కొన్నారు. ఆయా పార్టీల కదలికలపై తమ కమిటీల నిఘా ఉంటుందని చెప్పారు. ఆయా పార్టీల అధినేతల పర్యటనల వివరాలను తమకు తెలియజేసి అనుమతులు పొందాలన్నారు. అభ్యర్థులు నిబంధనలు పాటించి ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా సహకరించాలని కోరారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ శేషాద్రి, తహసీల్దార్ రవీంద్ర పాల్గొన్నారు.

నాణ్యమైన తీర్పులకు కృషి చేయాలి

న్యాయవాదులకు జిల్లా న్యాయమూర్తి పార్థసారథి సూచన


మాట్లాడుతున్న జిల్లా జడ్జి పార్థసారథి, పక్కన కాసు వెంకటరెడ్డి, బ్రహ్మారెడ్డి

నగరంపాలెం: న్యాయవాదులందరూ ఐక్యంగా ఉండి, నాణ్యమైన తీర్పులకు కృషి చేయాలని జిల్లా జడ్జి పార్థసారథి సూచించారు. ఇటీవల ఎన్నికైన గుంటూరు బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గ పరిచయ కార్యక్రమంలో జిల్లా న్యాయమూర్తి పార్థసారథి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తగా ఎన్నికైన కార్యవర్గం సమన్వయంతో పనిచేయాలని కోరారు. సమస్యలెదురైతే తన దృష్టికి తీసుకువస్తే, పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జిల్లా బార్ అధ్యక్షుడు కాసు వెంకటరెడ్డి మాట్లాడుతూ నూతన కార్యవర్గం అందరికీ అందుబాటులో ఉంటుందన్నారు. కార్యక్రమంలో బార్ కౌన్సిల్ సభ్యులు పట్టిజోన్నల బ్రహ్మారెడ్డి, నాలుగు, ఐదో అదనపు జిల్లా జడ్జిలు శరత్‌బాబు, నీలిమ, జూనియర్ సివిల్ జడ్జిలు, అసోసియేషన్ మాజీ అధ్యక్షులు పొలూరి వెంకటరెడ్డి, చెరుకూరి సత్యనారాయణ, శాంతకుమార్, అసోసియేషన్ కార్యదర్శి అనురాధ, ఉపాధ్యక్షుడు గౌరీశంకర్, కోశాధికారి దేవదాస్, కార్యవర్గ సభ్యులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

డాక్టర్ వసంతరావుకు నేషనల్ ఎక్సలెన్స్ అవార్డు


అవార్డు గ్రహీత వసంతరావును సన్మానిస్తున్న వీసీ ఆచార్య రాజశేఖర్

ఏఎన్‌యూ: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం విద్యా విభాగ అధ్యాపకులు డాక్టర్ ఎం. వసంతరావుకు జాతీయ పురస్కారం వరించింది. అహ్మదాబాద్‌కు చెందిన గ్లోబల్ మేనేజ్ మెంట్ కౌన్సిల్ ఆదర్శ విద్యా సరస్వతి రాష్ట్రీయ పురస్కారం పేరుతో నేషనల్ ఎక్సలెన్స్ అవార్డు -2024 ను ప్రదానం చేసింది. ఈ సందర్భంగా వసంతరావును మంగళవారం యూనివర్సిటీలో ఉపకులపతి ఆచార్య పి.రాజశేఖర్ సత్కరించారు. ఈ సందర్భంగా ఉప కులపతి మాట్లాడుతూ.. వసంతరావు పరిశోధనలు యువతరం అధ్యాపకులకు ఆదర్శంగా నిలుస్తాయన్నారు. ప్రతి అధ్యాపకుడు బోధనా, పరిశోధన పట్ల ఆసక్తి చూపాలని సూచించారు. అవార్డు గ్రహీత డాక్టర్ వసంతరావు మాట్లాడుతూ బోధన, పరిశోధన రంగాలలో జాతీయ, అంతర్జాతీయ స్థాయి జర్నల్స్‌లో పరిశోధన పత్రాలు సమర్పించినందుకు గ్లోబల్ మేనేజ్‌మెంట్ కౌన్సిల్ తనకు ఈ అవార్డును ప్రదానం చేసిందన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణ, సీడీసీ డీన్ ప్రొఫెసర్ కె.మధుబాబు, దూరవిద్య కేంద్రం సంచాలకులు డాక్టర్ బి.నాగరాజు, నాక్ సంచాలకులు ప్రొఫెసర్ సంధ్య కోల్, విద్యా విభాగ సమన్వయకర్త డాక్టర్ పి. బ్రహ్మజీరావు, బీఈడీ కళాశాలల సమాఖ్య అధ్యక్షుడు గుండారెడ్డి, విశ్వవిద్యాలయ విద్యావిభాగ అధ్యాపకులు డాక్టర్ టి.సందీప్, డాక్టర్ రామిరెడ్డి, సిబ్బంది అనిత, వీరబాబు పాల్గొన్నారు.

ప్రలోభాలకు లోనుకాకుండా ఓటేయండి

అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ రాజకుమారి


మాట్లాడుతున్న జేసీ రాజకుమారి

తాడేపల్లిరూరల్ : ఓటు హక్కును వినియోగించుకునే వారు కుల, మత, రాజకీయ ప్రలోభాలకు లోనుకాకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, గుంటూరు జిల్లా జాయింట్ కలెక్టర్ రాజకుమారి సూచించారు. దుగ్గిరాల మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించిన సిస్టమాటిక్ ఓటర్ల ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్‌లో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆమె విచ్చేశారు. 85 సంవత్సరాల వయసు పైబడిన వారు, దివ్యాంగులకు కల్పించిన హోం ఓటింగ్ విధానంపై అవగాహన కల్పించాలన్నారు. ఓటు వేయడానికి వచ్చిన వారికి పోలింగ్ కేంద్రాల వద్ద మౌలిక వసతులు కల్పిస్తామని, 18 సంవత్సరాలు నిండిన వారు ఎవరైనా తమ ఓటు నమోదు కానట్లయితే ఫాం-6ను ఆన్‌లైన్ లేదా బూత్ లెవల్ అధికారిని కలిసి నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఓటర్లను ఉత్సాహపరుస్తూ ముగ్గుల పోటీలు, పాటల పోటీలు నిర్వహించి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు. కార్యక్రమానికి విచ్చేసిన ఓటర్ల చేత ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో, ఎటువంటి ఒత్తిడులకు ప్రభావితం కాకుండా ఎన్నికల్లో నిర్భయంగా ఓటు వేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం నైతిక ఓటింగ్ సందేశం బాగ్స్ (బూత్ లెవల్ అవేర్‌నెస్ గ్రూప్స్) ద్వారా ప్రతి ఇంటికీ చేరాలని తెలియజేశారు. దుగ్గిరాల మండలంలోని పోలింగ్ కేంద్రాలను రాజకుమారి పరిశీలించారు.

బాబూ.. దళితులకు క్షమాపణ చెప్పు!

దళిత సంఘాల నాయకులు డిమాండ్


మాట్లాడుతున్న నాయకులు

మంగళగిరి: 54 మంది దళిత పేద బడుగు బలహీనవర్గాలకు ఇళ్ల స్థలాలు దక్కకుండా కోర్టుకు వెళ్లి అడ్డుకున్న చంద్రబాబు ముందుగా దళిత జాతికి క్షమాపణ చెప్పాలని దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని ఐబీఎన్ భవన్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన సమావేశంలో దళిత సంఘాల నాయకులు మాట్లాడారు. ఎస్‌డీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మాదిగాని గురునాథం మాట్లాడుతూ అన్ని రాజకీయ పార్టీలు జనాభా దామాషా ప్రకారం దళితులకు సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా బహుజన నాయకులతో కలిసి బహుజన రాజకీయ చైతన్య యాత్ర నిర్వహిస్తున్నామని తెలిపారు. బహుజన పరిరక్షణ సమితి నాయకుడు ఈపూరి ఆదామ్ మాట్లాడుతూ 54 వేల మందికి రాజధాని అమరావతిలో ఇళ్ల స్థలాలు కేటాయిస్తే రాజధానిలో దళిత పేద బడుగు బలహీనవర్గాలు ఉంటే సామాజిక సమతుల్యత దెబ్బతింటుందని కోర్టుకు వెళ్లి ఆపిన చంద్రబాబు వారిని ఓట్లు ఎలా అడుగుతారని ప్రశ్నించారు. ఎంఎస్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు సీఎం జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లిషు మీడియం ప్రవేశపెడితే కోర్టుకెళ్లి అడ్డుకున్నదెవరని నిలదీశారు. చంద్రబాబుకి టీడీపీకి దళిత బడుగు బలహీనవర్గాలను ఓట్లు అడిగే హక్కు ఎక్కడదని ప్రశ్నించారు. కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు బొలిమేర శామ్యూల్ పాల్గొన్నారు.

ఏపీ నాయీ బ్రాహ్మణ పొలిటికల్ జేఏసీ అధ్యక్షుడిగా వెంకట్


సంఘీభావం తెలియజేస్తున్న నాయకులు

నెహ్రూనగర్(గుంటూరు): ఆంధ్రప్రదేశ్ నాయీ బ్రాహ్మణ పొలిటికల్ జేఏసీ అధ్యక్షుడిగా కందుకూరి వెంకట్ ఎన్నికయ్యారు. గుంటూరు బ్రాడీపేటలో జేఏసీ ముఖ్య నాయకుల సమావేశం మంగళవారం జరిగింది. జేఏసీ ప్రధాన కార్యదర్శిగా మునగాటి రాజారావు, గౌరవ సలహాదారులుగా పి.వి.రమణయ్య, ఉడుముల్లాపురం సుబ్బారాయుడు, సభ్యులుగా భజంత్రీ రమేష్, వల్లూరు కోటేశ్వరరావు, ఆకునూరి సుబ్బారావు, నరవ పైడిరాజులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు వెంకట్ మాట్లాడుతూ రాష్ట్రంలో 13 లక్షలు పైగా ఉన్న నాయీ బ్రాహ్మణులను రాజకీయ పార్టీలు ఓటు బ్యాంకుగానే చూస్తున్నాయని విమర్శించారు.

తాడికొండ విద్యుత్ కేంద్రంలో లైన్ల మరమ్మతులు

- పాత వైర్ల స్థానంలో కొత్త విద్యుత్ వైర్లు
- 30వరకు విద్యుత్ సరఫరాలో స్వల్ప అంతరాయం
- ఏపీ ట్రాన్స్‌మిషన్ కార్పొరేషన్ పర్యవేక్షక ఇంజినీర్ శ్రీధర్

గుంటూరు ఈస్ట్: వేసవిలో వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించేందుకు 220 కేవీ తాడికొండ నుంచి 132 కేవీ, తాడేపల్లి ఉప కేంద్రానికి వచ్చే పవర్ లైన్‌కు పాత వైర్లు స్థానంలో కొత్త వైర్లు ఏర్పాటు చేస్తున్నట్లు ఏపీ ట్రాన్స్‌మిషన్ కార్పొరేషన్ పర్యవేక్షక ఇంజనీర్ శ్రీధర్ మంగళవారం తెలిపారు. ఈనెల 3 నుంచి 30వ తేదీ వరకు ప్రతిరోజూ ఉదయం 6 నుంచి సాయంత్రం 5 గంటల వరకు లైన్ల మార్పిడి పనులు చేయడం జరుగుతోందన్నారు. దీనివల్ల విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా గుంటూరు 132 కేవీ సబ్ స్టేషన్ నుంచి ప్రత్యామ్నాయ లైన్ల ద్వారా విద్యుత్ సరఫరా జరుగుతోందన్నారు. అయితే 33 కేవీ మంగళగిరి, నంబూరు, పెదకాకాని, మానస సరోవరం, ఆటోనగర్, పరిసర ప్రాంతాల్లో కొన్ని సమయాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతోందన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

రైతులూ.. తక్‌పట్టీ వెంట తీసుకెళ్లండి

- కమిషన్ వ్యాపారులు అందజేస్తారు
- మిర్చి రైతులకు మార్కెటింగ్ శాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు శ్రీనివాసరావు సూచన

కొరిటిపాడు (గుంటూరు): ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున గుంటూరు మార్కెట్ యార్డులో మిర్చి అమ్ముకుని నగదు రూపంలో తీసుకొని వెళ్లే రైతులు తప్పనిసరిగా సంబంధిత మిర్చి కమీషన్ వ్యాపారి వద్ద తక్‌పట్టి అడిగి తీసుకువెళ్లాలని మార్కెటింగ్ శాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు, యార్డు ఉన్నత శ్రేణి కార్యదర్శి కాకుమాను శ్రీనివాసరావు మంగళవారం ఒక ప్రకటనలో సూచించారు. గత వారం రోజులుగా రైతుల సొమ్మును అధికారులు స్వాధీనం చేసుకుంటున్నట్లు మార్కెట్ కమిటీ వారి దృష్టికి వచ్చిందన్నారు. ఎన్నికల షెడ్యూలు వెలువడిన దృష్ట్యా నిబంధనలు అనుసరించి ఆధారం లేకుండా రూ.50 వేలు పైబడి నగదును తీసుకువెళ్లడం కోడ్ ఉల్లంఘన కిందకు వస్తుందని వెల్లడించారు. రైతులు మార్కెట్ యార్డులో తమ ఎండు మిర్చిని అమ్ముకొని నగదు రూపంలో తీసుకొని వెళ్లే సమయంలో కమీషన్ వ్యాపారి నుంచి తప్పనిసరిగా తక్‌పట్టిని పొందిన తర్వాతనే నగదును తీసుకువెళ్లాలన్నారు. దీంతో సదరు నగదుకు ఆధారంగా తక్‌పట్టి ఉపయోగపడుతుందని తెలియజేశారు.

అప్రమత్తతతో వేసవి ఎండల నుంచి ఉపశమనం

పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్



నరసరావుపేట: జిల్లాలో ఎండ తీవ్రత అధికం కావడంతో వడదెబ్బ తగిలే ప్రమాదం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ సూచించారు. మంగళవారం కలెక్టరేట్ నుంచి జిల్లా ప్రజలకు వేసవి ఉష్ణోగ్రతలపై పలు సూచనలు చేశారు. ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావం వలన గతేడాదితో పోల్చితే మార్చి నెలలోనే మూడు డిగ్రీలు ఉష్ణోగ్రత అధికంగా నమోదైందన్నారు. ఈ అధిక ఉష్ణోగ్రతలు ఏప్రిల్, మే నెలల్లో కొనసాగే అవకాశం ఉందన్నారు. ఈసారి వడగాల్పుల ప్రభావం కూడా అధికంగా ఉండవచ్చునని భారత వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిందన్నారు. ఈనెల ఒకటిన మాచర్ల మండలంలో 42.7డిగ్రీలు, వినుకొండ, నరసరావుపేట, గురజాల, కారెంపూడి, రొంపిచర్ల, నూజెండ్ల మండలాల్లో 40 డిగ్రీల నుంచి 41 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని వివరించారు. మిగిలిన మండలాల్లో 37 డిగ్రీల నుంచి 39 డిగ్రీల వరకు నమోదు అయ్యిందన్నారు. రాబోయే మూడు రోజుల్లో అన్ని మండలాల్లో 42 డిగ్రీలు, రెంటచింతలలో 43 డిగ్రీలు నమోదయ్యే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వాహణ సంస్థ తెలియచేసిందన్నారు. కావున దినసరి కూలీలు ఉదయం పూటనే పనులు పూర్తి చేసుకొని మధ్యాహ్నంలోగా ఇళ్లకు చేరాలని సూచించారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు అత్యవసరం అయితే తప్ప బయటకు రావొద్దని పేర్కొన్నారు. బయటకు రావాలంటే తప్పకుండా గొడుగు సహాయం తీసుకోవాలని సూచించారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లలు, వృద్ధులు జాగ్రత్తగా ఉండాలని, ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని కోరారు. డీహైడ్రేషన్‌కు గురికాకుండా ఉండేందుకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ఇళ్లల్లో తయారు చేసిన లస్సీ, నిమ్మకాయ నీరు, మజ్జిగ, కొబ్బరినీరు తీసుకోవాలన్నారు.

ఆగని తనిఖీల పరంపర

ఇప్పటి వరకు రూ.1,84,77,900 స్వాధీనం

గుంటూరు వెస్ట్: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో తనిఖీ బృందాలు మంగళవారం జిల్లా వ్యాప్తంగా తనిఖీలు కొనసాగించారు. ప్రవర్తనా నియమావళిని ఉల్లఘించి తరలిస్తున్న అంశాలను స్వాధీనం చేసుకున్నారు. ఇందులో భాగంగా మంగళగిరి నియోజకవర్గ పరిధిలో 19.5 లీటర్ల మద్యం విలువ రూ.6200, తాడికొండ పరిధిలో రూ.1,24,350 నగదు, గుంటూరు పశ్చిమలో పార్టీ టవల్స్, 500 కరపత్రాలు విలువ రూ.1400, తూర్పులో రూ.10.80 లక్షలు నగదు సీజ్ చేశారని కలెక్టరేట్ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. ఇప్పటి వరకు జిల్లాలో స్వాధీనం చేసుకున్న నగదు, మద్యం, వస్తువులు విలువ రూ.1,84,77,900 ఉందని పేర్కొన్నారు.

వడదెబ్బకు గురికాకుండా జాగ్రత్తలు పాటించాలి

నరసరావుపేట: ఎండ తీవ్రత పెరుగుతున్న దృష్ట్యా జిల్లాలోని ప్రజలంతా వడదెబ్బ బారిన పడకుండా తగు సూచనలు, జాగ్రత్తలు పాటించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బీ.రవి కోరారు. దీనికి సంబంధించి మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఎప్పటికప్పుడు స్థానిక వాతావరణ సమాచారం తెలుసుకుంటూ అప్రమత్తంగా ఉండాలని కోరారు. తలనొప్పి, తల తిరగటం, తీవ్రమైన జ్వరం కలిగియుండటం, మత్తు నిద్ర, కలవరింతలు, ఫిట్స్, పాక్షికంగా, పూర్తిగా అపస్మారక స్థితికి వెళితే వడదెబ్బ తగిలినట్లుగా భావించాలన్నారు. ఎండ తీవ్రంగా ఉన్నప్పుడు తెలుపు రంగు గల పలుచటి కాటన్ వస్త్రాలను ధరించాలని, నెత్తికి టోపీ, రుమాలు కట్టు కోవాలని, వీలైనంతవరకు ఇంట్లో ఉండటానికి ప్రయత్నించాలని సూచించారు. దాహం వేయకపోయినా తరచుగా నీటిని త్రాగాలని, ఉప్పు కలిపిన మజ్జిగ, గ్లూకోజు కలిసిన నీటిని త్రాగవచ్చునన్నారు. వడదెబ్బకు గురైనవారిని నీడగా ఉన్న చల్లటి ప్రాంతానికి వెంటనే చేర్చాలని తడిగుడ్డతో శరీరం రుద్దుతూ ఉండాలని సూచించారు. ఐస్ నీటిలో బట్టను ముంచి శరీరం తుడవాలన్నారు. ఇంటి నుంచి బయటకు వెళ్ళేముందు ఒక గ్లాస్ మంచి నీరు త్రాగాలని, ఎండలో నుంచి వచ్చిన వెంటనే చల్లని నిమ్మరసం, కొబ్బరినీరు, చల్లనినీరు త్రాగాలని సూచించారు. తీవ్రమైన ఎండలో బయటికి వెళ్లినప్పుడు తల తిరగటం, ఇతర అనారోగ్య సమస్యలు ఏర్పడితే దగ్గరలో వున్న వైద్యుడిని సంప్రదించి ప్రాథమిక చికిత్స పొంది వడదెబ్బ బారిన పడకుండా కాపాడుకోవాలని సూచించారు. శరీరాన్ని డీహైడ్రేషన్‌కు గురిచేసే ఆల్కహాల్, టీ, కాఫీ, కార్బోనేటెడ్ శీతల పానీయాలు మానుకోవాలని సూచించారు.

మున్నంగిలో ఇసుక తవ్వకాలు నిలిపివేయండి

సబ్ కలెక్టర్ ప్రఖర్‌జైన్ ఆదేశం


విచారణ చేస్తున్న తెనాలి సబ్ కలెక్టర్ ప్రఖర్‌జైన్

మున్నంగి(కొల్లిపర): మున్నంగి కృష్ణానది వద్ద ఇసుక తవ్వకాలను నిలిపివేయాలని సబ్ కలెక్టర్ ప్రఖర్‌జైన్ ఆదేశించిరు. మంగళవారం ఆయన మున్నింగిలోని నది తీరాన్ని డీఎస్పీ రమేష్, సీఐ వెంకటేశ్వర్లు, తహసీల్దారు శ్రీనివాసులతో కలసి పరిశీలించి నాలుగు రోజుల క్రితం జరిగిన దాడులపై ఇరువర్గాలను పిలిపించి విచారించారు. ఇసుక తవ్వకాలు నిలిపివేయాలని, లేని పక్షంలో ఇలాంటి గొడవలు ఎక్కువ జరిగే అవకాశాలున్నాయని ఇరువర్గాలు అధికారులకు స్పష్టం చేశాయి. అనంతరం సబ్ కలెక్టర్ మాట్లాడుతూ గొడవలు అయిన విధానం బట్టి రీచ్‌ని మళ్లీ ప్రారంభిస్తే గొడవలు జరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో ఎన్నికలు పూర్తయ్యే వరకు రీచ్‌లో ఎటువంటి తవ్వకాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ముగ్గురి అరెస్ట్

కొల్లిపర: మండల పరిధిలోని మున్నంగి గ్రామంలో కరకట్ట వద్ద ఇసుక రీచ్ సమీపంలో దాడి కేసులో ముగ్గురిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ ఆర్ రవీంద్రరెడ్డి మంగళవారం తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం మున్నంగి ఇసుక రీచ్ లో ఇసుక తరలింపు విషయంలో అదే గ్రామానికి ఎస్సీ వర్గానికి చెందిన ఇరువర్గాలు శుక్రవారం సాయంత్రం పరస్పర దాడులు చేసుకున్నాయి. ఈ దాడుల్లో వేమూరి బాలరాజు, వేమూరి అశోక్ , వేమూరి రాజేష్ లకు గాయాలయ్యాయి. దీనిపై కేసు నమోదు చేసి నిందితులైన వేమూరి మోషే, వేమూరి చింతయ్య, యలమాటి సంజయ్యలను అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరుపరిచినట్లు వెల్లడించారు.

కాయర్ ఇండస్ట్రీలో భారీ అగ్ని ప్రమాదం

వినుకొండ టౌన్: పట్టణంలోని వెల్లటూరు రోడ్డులో గల నాగలక్ష్మి కాయర్ ఇండస్ట్రీలో మంగళవారం భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. సమాచారం అందిన మేరకు స్థానిక అగ్నిమాపక శాఖ అధికారులు సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తీసుకువచ్చేందుకు ప్రయత్నించారు. ఆస్తి నష్టం భారీగా ఉండవచ్చునని అధికారులు భావిస్తున్నారు. సంఘటనపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

సాక్షి
బాపట్ల

బుధవారం । 3 । ఏప్రిల్ । 2024

I



పోలీసు కవాతు

క్రోసూరు: మండలంలోని పారుపల్లి, పీసపాడు గ్రామాల్లో మంగళవారం సీఐ మంగారావు ఆధ్వర్యంలో పోలీసు కవాతు నిర్వహించారు.



ఘనంగా హరిద్ర శృంగారార్చన

పిట్టలవానిపాలెం: చందోలులో ఉన్న బగళాముఖి అమ్మవారి దేవాలయంలో మంగళవారం హరిద్ర శృంగారార్చన నిర్వహించారు. బండ్లమ్మను మహా గౌరీదేవిగా అలంకరించారు.

రంజాన్ వేళలు

	ఇఫ్తార్ (బుధ)	సహరి (గురు)
బాపట్ల	6.26	4.44
గుంటూరు	6.26	4.44
నరసరావుపేట	6.28	4.46

న్యూస్‌రీల్

ఏలూరు ఐజీకి గుంటూరు బాధ్యతలు

పట్నంబజారు: ఏలూరు ఐజీ జీవీజీ అశోక్‌కుమార్‌కు గుంటూరు రేంజ్ అదనపు బాధ్యతలు అప్పజెపుతూ ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రధానకార్యదర్శి కేఎస్ జవహర్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. గుంటూరు ఐజీ జి.పాలరాజును ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు బదిలీ చేసి, డీజీపీ కార్యాలయంలో రిపోర్టు చేయాలని ఆదేశించారు. ఈ మేరకు అశోక్‌కుమార్ అదనపు బాధ్యతలు చేపట్టనున్నారు.

హర్షవర్ధన్‌కు అరుదైన గౌరవం



గుంటూరు వెస్ట్ (క్రీడలు): మాజీ భారత జట్టు క్రీడాకారుడు, ఆంధ్రప్రదేశ్ హాకీ ప్రధానకార్యదర్శి హర్షవర్ధన్‌కు అరుదైన గౌరవం దక్కింది. ఆయనను హాకీ ఇండియా ఢిల్లీలో 'ఇంటర్నేషనల్ అంపైర్స్ మేనేజర్' అవార్డుతో సత్కరించింది. అవార్డుతోపాటు రూ.2.5 లక్షల నగదు బహుమతిని అందజేశారు. ఆంధ్రా నుంచి ఈ అవార్డు అందుకున్న తొలి వ్యక్తి ఆయనే కావడం గమనార్హం. సోమవారం ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో హాకీకి విశేష సేవలందించిన వారికి దక్కే గౌరవాన్ని హర్షవర్ధన్ దక్కించుకోవడం చాలా సంతోషమని ఆయన సతీమణి డబుల్ ఒలింపియన్ సత్తిగీత సంతోషం వ్యక్తం చేశారు. హర్షవర్ధన్ స్వస్థలం గుంటూరు జిల్లానే. జాతీయ, అంతర్జాతీయ హాకీ పోటీలకు ఆయన అంపైర్‌గా వ్యవహరిస్తున్నారు. అంతేకాకుండా రాష్ట్రంలో హాకీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తున్నారు. జిల్లా క్రీడాభివృద్ధి అధికారి జి.వెంకటేశ్వరరావుతోపాటు హాకీ క్రీడాకారులు అభినందనలు తెలిపారు.

యార్డులో 1,12,064 బస్తాల మిర్చి

కొరిటిపాడు(గుంటూరు): గుంటూరు మార్కెట్ యార్డుకు మంగళవారం 1,12,064 మిర్చి బస్తాలు రాగా, గత నిల్వలతో కలిపి ఈ-నామ్ విధానం ద్వారా 1,08,718 బస్తాలు అమ్మకాలు జరిగాయి. నాన్ ఏసీ కామన్ రకం 334, నంబర్-5, 273, 341, 4884, సూపర్-10 రకాల మిర్చి సగటు ధర రూ.8,000 నుంచి రూ. 19,000 వరకు పలికింది. నాన్ ఏసీ ప్రత్యేక రకం తేజ, బాడిగ, దేవనూరు డీలక్స్ రకాల మిర్చి సగటు ధర రూ.8,000 నుంచి 20,200 వరకు లభించింది. తాలు రకం మిర్చికి రూ.5,000 నుంచి రూ.12,000 వరకు ధర పలికింది. అమ్మకాలు ముగిసే సమయానికి యార్డులో ఇంకా 83,228 బస్తాల మిర్చి నిల్వ ఉన్నట్లు యార్డు ఇన్‌చార్జి కార్యదర్శి కాకుమాను శ్రీనివాసరావు తెలిపారు.

చెక్‌పోస్టుల వద్ద కట్టుదిట్ట భద్రత

బాపట్లటౌన్: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా చెక్‌పోస్టుల వద్ద కట్టుదిట్టమైన భద్రత చర్యలు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ వకుల్‌జిందాల్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 12 చెక్‌పోస్టులు చేసి పోలీస్ సిబ్బంది 24/7 విధులు నిర్వహించే విధంగా చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. ఇప్పటి వరకు రూ.4,63,65,316 విలువ చేసే నగదు, గంజాయి, అక్రమ మద్యాన్ని సీజ్ చేశామన్నారు. అక్రమ మద్యం, నగదు, ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే వస్తువులు, బహుమతులను వివిధ రూపాలలో అక్రమ రవాణా చేసే అవకాశం ఉంటుంది కనుక ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని ఆ ప్రకటనలో కోరారు.

పార్థసారథి అలంకారంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీవారు



మంగళగిరి: నగరంలో వేంచేసి ఉన్న లక్ష్మీనృసింహస్వామి వారు ఆస్థాన అలంకారోత్సవాలలో భాగంగా మంగళవారం రాత్రి పార్థసారథి అలంకారంలో దర్శనమిచ్చారు. భక్తులు పెద్ద సంఖ్యలో స్వామి వారిని దర్శించుకోగా ఉత్సవాన్ని ఆలయ ఈవో ఏ రామకోటిరెడ్డి పర్యవేక్షించారు.

వడగాడ్పులపై అప్రమత్తం

- ప్రాణ నష్టం లేకుండా చర్యలు
- జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషా

బాపట్ల: వేసవిలో పగటి ఉష్ణోగ్రతలు పెరుగుతున్న దృష్ట్యా వడ గాడ్పులకు ప్రాణనష్టం వాటిల్లకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఆదేశించారు. వేసవిలో తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ పట్టణాలు, మండల కేంద్రాలు, ఆయా గ్రామాలలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరారు. వడ దెబ్బ తగలకుండా ప్రజలు ముందస్తుగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని సూచించారు. వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందికి ఎన్నికల విధుల నుంచి మినహాయింపు ఇచ్చిన దృష్ట్యా విస్తృత ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ప్రస్తుతం వేసవిలో పగటి ఉష్ణోగ్రత 47 నుంచి 48.3 డిగ్రీల వరకు నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన విషయాన్ని ఈ సందర్భంగా సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. ఈ నేపథ్యంలో ప్రజలకు తాగునీరు అందుబాటులో ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ముఖ్యంగా 70 నుంచి 80 సంవత్సరాలు దాటిన వారి ఆరోగ్య పరిస్థితిని గమనించాల్సి ఉందని వివరించారు. వృద్ధులు తీసుకునే ఆహారంలో ద్రవపదార్థాలు అధికంగా ఉండేలా వారి కుటుంబాకులకు అవగాహన కల్పించాలని సూచించారు. వడగాడ్పులు పెరిగితే పశువులు, గేదెలు, పక్షులు, జంతువులు మృతి చెందే అవకాశం ఉందని, మరణాల నివారణపై చర్యలు తీసుకోవాలన్నారు.



సమావేశంలో అధికారులతో సమీక్ష చేస్తున్న జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషా

ఉపాధి పనులు ప్రాంతాల్లో..

ఉపాధి పనులు జరిగే ప్రాంతాలలో అధికారులు టెంట్, తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా తెలిపారు. అత్యవసర పరిస్థితుల కోసం ప్రస్తుతం జిల్లాలో 70 వేల ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఉండగా మరో రెండు లక్షలు ప్యాకెట్లు సిద్ధం చేసుకోవాలన్నారు. ఉపాధి హామీ పనులు ఉదయం 6 నుంచి పదిన్నర గంటలకు పూర్తయ్యేలా చూడాలన్నారు.

సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులు నింపాలి..

కృష్ణా పశ్చిమ డెల్టాకు విడుదల చేయనున్న నీటితో జిల్లాలోని సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులన్నీ నింపాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రస్తుతం విడుదలైన నీరు కాలువల ద్వారా జిల్లాకు చేరుతుందని చెప్పారు. కేవలం తాగునీటి అవసరాల కొరకు విడుదలయ్యే నీటిని వ్యవసాయానికి, చేపల చెరువులకు వినియోగించరాదని హెచ్చరించారు. తాగునీటి అవసరాలకు గాకుండా నీటి చౌర్యానికి పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. దిగువ ప్రాంతాలలోని తాగునీటి చెరువులకు నీరందేలా అధికారులు పర్యవేక్షించాలని పేర్కొన్నారు. లస్కర్లు రెండు రోజుల్లో విధులకు హాజరవ్వాలన్నారు. గ్రామాలలో చెడిపోయిన చేతి పంపులు, బోర్లన్నింటిని యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పశువులకు గ్రామాలలో ఉన్న 310 నీటి కుంటలను నీటితో నింపాలని ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయతీ శాఖ అధికారులను ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాలలో పక్షుల కొరకు ప్రత్యేకంగా నీటితొట్లు ఏర్పాటు చేయాలన్నారు. పట్టణంలో సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌ల ఏర్పాటు, నిల్వ సామర్థ్యం పెరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్.సత్తిబాబు, బాపట్ల, చీరాల, రేపల్లె ఆర్డీఓలు జి.రవీందర్, జి.సూర్యనారాయణరెడ్డి, హెలా షారోన్, వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఎస్.విజయమ్మ పాల్గొన్నారు.

ఓటు నమోదు, బదిలీ కోసం దరఖాస్తులు

జాయింట్ కలెక్టర్ శ్రీధర్

బాపట్ల: నూతన ఓటర్ల నమోదు, ఓటు బదిలీ కోసం ఈనెల 15వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చు అని జాయింట్ కలెక్టర్, బాపట్ల అసెంబ్లీ నియోజకవర్గ ఆర్వో సి.హెచ్.శ్రీధర్ తెలిపారు. బాపట్ల తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో జేసీ మాట్లాడారు. బాపట్ల అసెంబ్లీ నియోజకవర్గంలో 1,89,707 మంది ఓటర్లు ఉన్నారని అందులో 92, 182 మంది పురుషులు, 97, 517 మంది మహిళా ఓటర్లు ఉన్నారన్నారు. ఇంకా ఎవరైన అర్హత ఉండి ఓటు హక్కు పొందనివారు ఉంటే దరఖాస్తు చేసుకోవాలని కోరారు. నియోజకవర్గంలో 80 సంవత్సరాలు పైబడిన వారు 1,400 మంది, దివ్యాంగులు 2,488 మంది ఉన్నారన్నారు. 18 సెక్టార్ ఆఫీసర్లు, 288 మంది బీఎల్వోలు పనిచేస్తున్నారన్నారు. వృద్ధులు, దివ్యాంగులకు హోమ్ ఓటింగ్ కల్పించేందుకు 13డీ ఫారం పూర్తి చేసి బీఎల్ఓల ద్వారా తనకు సమర్పించాల్సి ఉంటుందని చెప్పారు. ఓటరు మాత్రమే ఈ విధంగా దరఖాస్తు చేయాలన్నారు. దరఖాస్తు చేస్తుకున్న వారి ఇంటి వద్దకెళ్లి ఓటు తీసుకోవటం జరుగుతుందని వివరించారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 1,266 సర్వీసు ఓట్లు ఉన్నాయని ఎలక్ట్రానిక్ మాధ్యమం ద్వారా ఓటు తీసుకునే అవకాశం కల్పిస్తున్నామని పేర్కొన్నారు. సమాచారం కొరకు టోల్‌ఫ్రీ నంబరు 08643-297233లో సంప్రదించాలని చెప్పారు.



గ్రామంలో సమస్యలు తెలుసుకుంటున్న అద్దంకి అసెంబ్లీ అభ్యర్థి పానెం చిన హనిమిరెడ్డి

హామీలన్నీ అమలు ఘనత

సీఎం వైఎస్ జగన్‌దే

- అద్దంకి అసెంబ్లీ అభ్యర్థి చిన హనిమిరెడ్డి
- కుర్రావానిపాలెం, తూర్పుపాలెంలలో జోరుగా ఎన్నికల ప్రచారం

మేదరమెట్ల(అద్దంకి రూరల్): కుల, మత పార్టీలకు అతీతంగా ఇచ్చిన హామీలన్నీ అమలు ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనని అద్దంకి వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి పానెం చిన హనిమిరెడ్డి పేర్కొన్నారు. కొరిశపాడు మండలంలోని కుర్రావానిపాలెం, తూర్పుపాలెం గ్రామాల్లో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా హనిమిరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగనన్న ఇచ్చిన హామీలు నెరవేర్చారన్నారు. 14 సంవత్సరాల పాటు ముఖ్యమంత్రిగా పనిచేశానని గొప్పలు చెప్పుకునే చంద్రబాబు ఇచ్చిన 600 హామీల్లో ఓ ఒక్కటి అమలు చేయలేక పోయి మేనిఫెస్టోను వెబ్‌సైట్ నుంచి తొలగించారని ఎద్దేవా చేశారు. సంక్షేమ పథకాలు, పింఛన్‌లు, రేషన్ ఇంటికి వచ్చి అందించే జగనన్న ప్రభుత్వం కావాలో.. జన్మభూమి కమిటీలతో ఎదరు చూసే ప్రభుత్వం కావాలో ఒక్కసారి ఆలోచించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఒంటరిగా గెలవలేని బాబు జనసేన, బీజేపీతో పొత్తు పెట్టుకుని మరోసారి మోసం చేసేందుకు ప్రజల వద్దకు వస్తున్నారని చెప్పారు. తాను అద్దంకి నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, ఏ సమస్య అయినా నేరుగా తమను చెబితే పరిష్కరిస్తానన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థిగా నందిగం సురేష్, అద్దంకి అసెంబ్లీ అభ్యర్థిగా తనకు, రెండు సార్లు బటన్ నొక్కి ఆశీర్వదించాలని కోరారు. రెండు గ్రామాల్లో హనిమిరెడ్డికి ప్రజలు బ్రహ్మరథం పట్టి స్వాగతం పలికారు. ఇంటింటా తిరుగుతూ ప్రతి ఒక్కరికి ఆప్యాయంగా పలకరిస్తూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పింఛన్ సొమ్మును ఇంటికి తీసుకువచ్చే వలంటీర్లపై విషం చిమ్ముతున్న చంద్రబాబు, పవన్ కల్యాణ్‌లపై అవ్వాతాతలు ఆగ్రహం వ్యక్తం చేసి, తమ ఓటు జగనన్నకే వేస్తామని హనిమిరెడ్డికి తెలిపారు.

వైఎస్ జగన్‌ను మళ్లీ సీఎంగా చేసుకుందాం

- వేమూరు ఎమ్మెల్యే అభ్యర్థి వరికూటి
- దుండిపాలెంలో ఎన్నికల ప్రచారం

చుండూరు(వేమూరు): ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మరోసారి అధికారంలోకి వస్తేనే పేదలకు మంచి జరుగుతుందని వైఎస్సార్ సీపీ వేమూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి వరికూటి అశోక్‌బాబు అన్నారు. చుండూరు మండలం దుండిపాలెంలో ఎన్నికల ప్రచారం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అశోక్‌బాబు మాట్లాడుతూ పేదలపై చంద్రబాబు కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కొనసాగింపే తమ ధ్యేయమని పేర్కొన్నారు. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఎన్ని కుట్రలు పన్నినా తమ విజయాన్ని ఆపలేరని చెప్పారు. కూటమికి ప్రజల్లో విశ్వసనీయత లేదన్నారు. ఇచ్చిన హామీలను నిలబెట్టిన సీఎం వైఎస్ జగన్‌కు పట్టం కట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని వివరించారు. ప్రజలందరూ వైఎస్ జగన్‌కు బాసటగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. తొలుత గడప గడపకు వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కారుమూరు వెంకటరెడ్డి, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి వరికూటి అమృతపాణి, సర్పంచి భగవద్గీత, ఎంపీపీ జాలాది రూబెన్, జెడ్పీటీసీ సభ్యురాలు దాట్ల సౌజన్య, పార్టీ మండల కన్వీనర్ అన్నపురెడ్డి రఘురామిరెడ్డి, వైఎస్సార్ సీపీ వివిధ విభాగాల నేతలు గాదె శిరామకృష్ణారెడ్డి, ఉయ్యూరి అప్పిరెడ్డి, కొండా శివప్రసాద్‌రెడ్డి, దాది వెంకట సుబ్బారావు, అన్నపురెడ్డి వీరారెడ్డి, సాంబిరెడ్డి, విజయభాస్కర్ రెడ్డి, డాన్‌బాస్కో పాల్గొన్నారు.



చుండూరు మండలం దుండిపాలెంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి వరికూటి

రూ.20.90 లక్షలు స్వాధీనం

వేమూరు: మండలంలోని యడవూరు చెక్‌పోస్టు వద్ద తనిఖీల్లో రూ.20.90 లక్షలను పోలీసులు మంగళవారం స్వాధీనం చేసుకున్నారు. దామెర్ల రమేష్‌బాబు తెనాలి నుంచి కొల్లూరు కారులో వెళ్తుండగా పోలీసులు తనిఖీ చేశారు. అతడి వద్ద కారులో నగదు దొరికింది. ఆధారాలు చూపకపోవడంతో ఎన్నికల నిబంధనల మేరకు స్వాధీనం చేసుకున్నట్లు సీఐ రామకృష్ణ తెలిపారు. తనిఖీల్లో ఎంపీడీఓ కార్యాలయ సూపరింటెండెంట్ అనూరాధ, ఏఎస్ దానయ్య పాల్గొన్నారు.

టోల్ ప్లాజా వద్ద రూ.3.20 లక్షలు...

చినగంజాం: చినగంజాం- ఉప్పుగుండూరు మధ్య జాతీయ రహదారిపై టోల్ ప్లాజా వద్ద ఏర్పాటు పోలీసులు మంగళవారం రూ.3.20 నగదు స్వాధీనం చేసుకున్నారు. ఎస్ఐ ఎం.శ్రీనివాసరావు తెలిపిన వివరాలు... ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం ఇన్‌చార్జి కాలేషా తన బృందంతో చెక్ పోస్టు వద్ద తనిఖీలు నిర్వహించారు. తెలుపు రంగు బొలెరో వాహనం వెళ్తుండగా ఆపి తనిఖీ చేశారు. వాహనంలో డ్రైవర్ షేక్ బషు, మరో వ్యక్తి దామచర్ల రాజేష్ ఉన్నారు. కారును తనిఖీ చేస్తున్న సమయంలో వారికి డ్యాష్ బోర్డులో నల్లటి కవరులో రూ.3.20 లక్షలు ఉన్నట్లు గుర్తించారు. జీడి పప్పు అమ్మిన రశీదు పుస్తకంలో 10 రశీదులు ఉన్నట్లు గుర్తించారు. నగదును సీజ్ చేసి జిల్లా విజిలెన్స్ కమిటీకి అప్పగించినట్లు ఎస్ఐ తెలిపారు. దానికి సంబంధించిన రశీదులు చూపించి నగదు విడిపించుకునేందుకు వారికి అవకాశం ఉందన్నారు. తనిఖీల్లో ఎస్ఐ ఎం.శ్రీనివాసరావు, ఎం.ముస్తాఫా, డీ శ్రీనివాసరావు, పీ హేమసుందర్, టీ నాగేశ్వరరావు పాల్గొన్నారు.



యడవూరులో స్వాధీనం చేసుకున్న నగదుతో అధికారులు

పాఠశాలల్లో వాటర్ బెల్స్

నేటి నుంచి అన్ని పాఠశాలల్లో అమలుకు ఆదేశాలు

గుంటూరు ఎడ్యుకేషన్: పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో పాఠశాలల్లో విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు విద్యాశాఖ ముందస్తు జాగ్రత్తలు చేపట్టింది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో గతేడాదితో పోల్చితే ప్రస్తుతం రెండు, మూడు డిగ్రీలు అధికంగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్న దృష్ట్యా, నిర్ణీత సమయానికి తాగునీటిని తాగే విధంగా వాటర్ బెల్ అనే విధానాన్ని తీసుకువచ్చినట్లు గుంటూరు జిల్లా విద్యాశాఖాధికారి పి.శైలజ మంగళవారం తెలిపారు. బుధవారం నుంచి వాటర్ బెల్స్‌ను అమల్లోకి తేవాలని ఆయా పాఠశాలల హెచ్ఎంలు, ప్రిన్సిపాల్స్‌ను ఆదేశించారు. విద్యార్థులు నీటిని తాగేందుకు వీలుగా రోజులో మూడుసార్లు వాటర్ బెల్ మోగించాలన్నారు. ఉదయం 8.45 గంటలకు, 10.05 గంటలకు, తిరిగి 11.50 గంటలకు వాటర్ బెల్ మోగించే విధంగా చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. డీ-హైడ్రేషన్‌కు గురి కాకుండా ఉండేందుకు పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఎస్.సురేష్‌కుమార్ ఉత్తర్వులు విడుదల చేశారని చెప్పారు.

వాణిజ్య దృష్టితో వ్యవసాయం చేయాలి

ఐసీఏఆర్ డెప్యూటీ డైరెక్టర్ జనరల్ ఆర్.సి.అగర్వాల్

బాపట్ల: వాణిజ్య దృష్టితో వ్యవసాయం చేసేట్లుగా రైతులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చర్ రీసెర్చ్(ఐసీఏఆర్, వ్యవసాయ విద్య) డెప్యూటీ డైరెక్టర్ జనరల్ ఆర్.సి.అగర్వాల్ అన్నారు. స్థానిక వ్యవసాయ కళాశాలలో జాతీయ స్థాయి శాస్త్ర సాంకేతిక సదస్సు మంగళవారం ప్రారంభించారు. అగర్వాల్ మాట్లాడుతూ భారతదేశంలో 80 శాతం వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నట్లు చెప్పారు. మనం ఆహార భద్రత, పోషకాహారంపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. భవిష్యత్ వ్యవసాయం, వ్యవసాయ శాస్త్ర సాంకేతిక రంగాల ఆధారంగా నూతన సాంకేతిక పరిజ్ఞానం ఆవిష్కరణ దిశగా రైతుల ఆర్థిక స్థితి గతులను మెరుగుపరచడం అనే అంశంపై జరుగుతున్న ఈ సదస్సు చాలా ఘనమైనదని ఈ ఒకే ఒక్క అంశంపై అనేక సదస్సులు నిర్వహించవచ్చని అభిప్రాయపడ్డారు. భారత వ్యవసాయ పరిశోధన మండలి వారి సంస్థాగత అభివృద్ధి పథకం ద్వారా దేశంలోని 76 వ్యవసాయ విశ్వ విద్యాలయాల నుంచి 2,900 మంది విద్యార్థులు, 1400 మంది అధ్యాపకులను ఎంపిక చేసి, వివిధ దేశాలలో నూతన వ్యవసాయ ఆవిష్కరణల సందర్శన మరియు శిక్షణ నిమిత్తం పంపించడం జరిగిందని వివరించారు. దీనికోసం రూ.26 కోట్లు ఖర్చు చేసినట్లు చెప్పారు. తద్వారా లభించిన ప్రగతిని ప్రపంచ బ్యాంకు అభినందించిందని తెలిపారు. కృషికోష్ వెబ్‌సైట్‌లో ప్రచురించబడిన పరిశోధన పత్రాల ఆధారంగా నూతన ఆవిష్కరణలు రూపొందిస్తున్నామని తెలిపారు.



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఆర్.సి.అగర్వాల్

వాతావరణంపై ఆధారపడటం వలన సంక్షోభం

సదస్సుకు అధ్యక్షత వహించిన విశ్వ విద్యాలయ ఉపకులపతి డాక్టర్ ఆర్.శారద జయలక్ష్మీదేవి మాట్లాడుతూ వాతావరణంపై ఆధార పడటం వలన వ్యవసాయ రంగం అనేక సంక్షోభాలను ఎదుర్కొంటుందని తెలిపారు. స్నాతకోత్తర వ్యవసాయ విద్యార్థులు తమ ఆవిష్కరణల ద్వారా రైతుల సంక్షేమం కోసం పాటుపడాలని కోరారు. కృత్రిమ మేధను రైతుల స్థాయికి చేర్చాలని, వ్యవసాయంలో విలువ ఆధారిత పరిశోధనలపై దృష్టి సారించాలని సూచించారు. వ్యవసాయంలో జీవ సాంకేతిక పురోభివృద్ధి అనే అంశంపై కీలకోపన్యాసం చేసిన సెంట్రల్ టుబాకో రీసెర్చ్ ఇనిస్టూట్యూట్ డైరెక్టర్ డాక్టర్ ఎం.శేషు మాధవ్ మాట్లాడారు. భారత దేశ ఆదాయంలో వ్యవసాయానిదే ప్రధాన పాత్ర అని, వ్యవసాయ ఉత్పత్తిలో 75 శాతానికి పైగా సన్నకారు రైతులు ద్వారా చేకూరుతుందని వివరించారు. విశ్వ విశ్వవిద్యాలయ పీజీ డీన్ డాక్టర్ ఏవీ రమణ మాట్లాడుతూ ఇటివంటి జాతీయ సదస్సులలో పాల్గొనడం వలన విద్యార్థులకు భావ వ్యక్తీకరణ నైపుణ్యం పెంపొందుతుందని, ఆత్మ విశ్వాసం, వ్యవసాయ పరిజ్ఞానం పెరుగుతాయన్నారు. గౌరవ అతిథి నాబార్డ్ చీఫ్ జనరల్ మేనేజర్ ఎం.ఆర్. గోపాల్ మాట్లాడుతూ వాతావరణ మార్పుల దృష్ట్యా 2030 నాటికి ఆహార ధాన్యాల ఉత్పత్తిని పెంచడం పెద్ద సవాల్ అని హెచ్చరించారు. కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇటువంటి జాతీయ సదస్సులు నిర్వహించే అతి కొద్ది వ్యవసాయ విశ్వవిద్యాలయాలలో ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఒకటని, ఇప్పటి వరకు ఏడు సదస్సులు నిర్వహించినట్లు తెలిపారు. ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ డి.సాయి రామ్‌కుమార్ పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక



బాపట్ల: గ్రామాల అభివృద్ధికి వైఎస్సార్ సీపీ ప్రత్యేక ప్రణాళిక తో ముందుకెళ్లినట్లు ఎమ్మెల్యే కోన రఘుపతి పేర్కొన్నారు. ఈస్ట్ బాపట్ల, పిన్నిబోయినవారిపాలెంలో ఎన్నికల ప్రచార మంగళవారం చేపట్టారు. ఇంటింటికి వెళ్లి ప్రచారం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకున్నామని చెప్పారు. సంక్షేమ, అభివృద్ధి ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనని వివరించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కోకి రాఘవరెడ్డి, నాయకులు నరేన్, మోర్ల సముద్రాల గౌడ్ పాల్గొన్నారు.

జగనన్నతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

- ఎమ్మెల్యే అభ్యర్థి వెంకటేష్
- తోటవారిపాలెంలో ఆత్మీయ సమావేశం

చీరాల టౌన్: సమస్యలతో సతమవుతున్న రాష్ట్రాన్ని గాడిలో పెట్టి రాష్ట్రాభివృద్ధితో పాటుగా రాష్ట్ర ప్రజల సంక్షేమానికి అధిక ప్రాధాన్యమిచ్చిన వైఎస్సార్ సీపీని మళ్లీ అధికారంతోకి తీసుకువచ్చేందుకు అందరూ సైనికుల్లా పనిచేయాలని పార్టీ అసెంబ్లీ అభ్యర్థి కరణం వెంకటేష్ పిలుపునిచ్చారు. మండలంలోని తోటవారిపాలెంలో నాయకులు, ప్రజలతో ఆత్మీయ సమావేశం మంగళవారం రాత్రి నిర్వహించారు. తొలుత పోలేరమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ ఐదేళ్లలో చీరాల నియోజకవర్గంతో పాటుగా రాష్ట్రంలోని అన్నీ ప్రాంతాలను అభివృద్ధి పథంలో నడిపించడంతో పాటుగా ప్రజల సంక్షేమానికి బృహత్తర పథకాలు అందించిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎంని చేసుకుందామని పిలుపునిచ్చారు. అసెంబ్లీ అభ్యర్థిగా తనకు, పార్లమెంట్ అభ్యర్థిగా ఎంపీ నందిగం సురేష్‌కు ఫ్యాన్ గుర్తుపై ఓట్లేసి గెలిపించాలని కోరారు. తోటవారిపాలెంలో గత పాలకులు విస్మరించినప్పటికి శాశ్వతంగా అభివృద్ధి పనులతో పాటుగా పెండింగ్ పనులను పూర్తి చేశామని వివరించారు. ప్రతిపక్ష పార్టీలు ఇచ్చే ఆచరణ కాని హామీలను పట్టించుకోకుండా వైఎస్సార్ సీపీకి, సీఎం జగనన్నకు అందరు సంపూర్ణ మద్దతివ్వాలని కోరారు. దీంతో గ్రామస్తులు అందరు తమకు అన్నీ విధాలుగా అండగా నిలుస్తున్న వెంకటేష్ గెలుపునకు తమవంతుగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కార్పొరేషన్ డైరెక్టర్ జి.శ్రీనివాసరావు, పార్టీ మండల అధ్యక్షుడు అంకాళరెడ్డి, నాయకులు శివపార్వతి, కోటేశ్వరరావు, శీలం వెంకటేశ్వరమ్మ, డి.అబ్రహం, సాంబశివరావు, రాములు, లక్ష్మీపతి, సాంబయ్య, సాంబయ్య, వెంకటరావు, సుబ్బారావు, మంగమ్మ, చిరంజీవి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న అసెంబ్లీ అభ్యర్థి కరణం వెంకటేష్

క్లుప్తంగా

పాము కాటుతో బాలిక మృతి


దుర్గా భవాని (ఫైల్)

పిట్టలవానిపాలెం: పాము కాటుతో బాలిక మృతి చెందిన ఘటన మండలంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు.. మండలం ఖాజీపాలెం శివారు ఎస్టీ కాలనీకి చెందిన మచ్చ మురళీ, కామేశ్వమ్మ దంపతులకు ముగ్గురు సంతానం . పెద్ద కుమార్తె దుర్గాభవాని(12) ఖాజీపాలెం మంతెన సుబ్బరాజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆరో తరగతి చదువుతోంది. దుర్గా భవాని మంగళవారం ఉదయం ఆరు గంటల సమయంలో టిఫిన్ చేయడానికి బీరువాలో డబ్బులు తీసుకునేందుకు బీరువాను తెరిచింది. బీరువా కింద నుంచి తెల్ల త్రాచు పాము దుర్గా భవానీని కాటు వేసింది. ఏదో పురుగు కుట్టింది అనుకుని ఎవరికీ ఈవిషయం చెప్పలేదు. ఉదయం 8 గంటల సమయంలో తల తిరుగుతుందని స్నేహితులతో చెప్పడంతో బాలికను తల్లిదండ్రుల వద్దకు తీసుకెళ్లారు. కాలిపై ఉన్న గాట్లు చూసి పాము కరిచింది అని గ్రహించిన వారు పిట్టలవానిపాలెం సామాజిక ఆరోగ్యకేంద్రానికి తీసుకెళ్లారు. అక్కడ నుంచి తెనాలి ఏరియా వైద్యశాలకు తరలించారు. మార్గ మధ్యంలోనె దుర్గా భవాని మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. స్థానికులు ఇంటి లోపల నాపరాయిని తొలగించి చూడడంతో ఆశ్చర్యానికి గురయ్యారు. తెల్లత్రాచు పాము ఆనవాళ్లు కనిపించాయి. నాపరాయి కింద సుమారు ఏడాది కాలంగా పాము కుబుసం విడుస్తున్నట్లుగా గుర్తించారు.

కార్పొరేట్‌లకు కొమ్ముకాసేది చంద్రబాబే

- ప్రజలు ఆలోచించి ఓటు వేయాలి
- ఎంపీ సురేష్, అసెంబ్లీ అభ్యర్థి బాలాజీ పిలుపు
- వలపర్లలో ఎన్నికల ప్రచారం


ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని అభ్యర్థిస్తున్న ఎంపీ సురేష్, అసెంబ్లీ అభ్యర్థి బాలాజీ

మార్టూరు: రాష్ట్రంలో మెజారిటీ శాతంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీల సంక్షేమానికి దోహదపడే ప్రభుత్వమా..? లేక కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాసే ప్రభుత్వమా ? ఏది కావాలో ఆలోచించుకుని ప్రజలు నిర్ణయం తీసుకునే సమయం వచ్చిందని బాపట్ల ఎంపీ నందిగం సురేష్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని వలపర్లలో ఎంపీ నందిగం సురేష్, నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి యడం బాలాజీ, చీరాల మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఎంపీ సురేష్ మాట్లాడుతూ బడ్జెట్‌లోనూ అధికారంలోనూ సింహభాగం దళిత, మైనారిటీ వెనుకబడిన వర్గాలకు అప్పగించిన వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనకు ప్రజలు మరోసారి ఓటు వేసి పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. పెన్షన్ల పంపిణీకి వలంటీర్లను దూరం చేసి గుండెలాగుతున్న వృద్ధుల ఉసురు చంద్రబాబుకు తగులుతుందన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి యడం బాలాజీ మాట్లాడుతూ ఐదేళ్ల కాలంలో వలపర్ల గ్రామానికి రెండు సచివాలయాల పరిధిలో సుమారు రూ.50 కోట్లు అర్హులైన లబ్ధిదారులకు పలు సంక్షేమ పథకాల రూపంలో బ్యాంకు ఖాతాలలో నేరుగా అవినీతికి తావు లేకుండా నేరుగా జమ చేశామన్నారు. లబ్ధి పొందిన ప్రతి ఒక్కరూ తనకూ ఎంపీ అభ్యర్థి సురేష్‌కు ఓటు వేసి అండగా నిలవాలని కోరారు. చీరాల మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు మాట్లాడుతూ బాబు హయాంలో అసమర్థ నిర్ణయాల కారణంగా చేనేత రంగం కుదేలై దిక్కుతోచని స్థితిలో ఉన్న నేత కార్మికులకు సంవత్సరానికి రూ.24 వేలు నేతన్న నేస్తం రూపంలో అందించి జవసత్వాలు కల్పించిన సీఎం జగన్‌కు రాష్ట్రంలోని చేనేతలంతా అండగా ఉందామని పిలుపునిచ్చారు. బాపట్ల పార్లమెంట్ అభ్యర్థిగా నందిగం సురేష్‌కు పర్చూరు నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థిగా యడం బాలాజికి వచ్చే ఎన్నికలలో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని నాయకులు పిలుపునిచ్చారు.

కార్యకర్తలలో జోష్..

ఎన్నికల ప్రచారం కొరకు వలపర్ల వచ్చిన ఎంపీ నందిగం సురేష్, అభ్యర్థి యడం బాలాజీ, చేనేత నాయకులు జంజనం శ్రీనివాసరావు రాకతో కార్యకర్తల్లో నూతన ఉత్సాహం వెల్లివిరిసింది. స్థానిక సినిమా హాలు సెంటరు చేనేత కాలనీ, ఎస్ కాలనీలోని ఇంటింటికీ నాయకులు తిరుగుతూ ఫ్యాను గుర్తుకు ఓటు వేసి అభ్యర్థులను గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో పర్చూరు నియోజకవర్గంలోని ఆరు మండలాల నాయకులు మార్టూరు మండల వలపర్ల గ్రామ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

డాక్టర్ వసంతరావుకు నేషనల్ ఎక్సలెన్స్ అవార్డు


అవార్డు గ్రహీత వసంతరావును సన్మానిస్తున్న వీసీ ఆచార్య రాజశేఖర్

ఏఎన్‌యూ: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం విద్యా విభాగ అధ్యాపకులు డాక్టర్ ఎం. వసంతరావుకు జాతీయ పురస్కారం వరించింది. అహ్మదాబాద్‌కు చెందిన గ్లోబల్ మేనేజ్ మెంట్ కౌన్సిల్ ఆదర్శ విద్యా సరస్వతి రాష్ట్రీయ పురస్కారం పేరుతో నేషనల్ ఎక్సలెన్స్ అవార్డు -2024 ను ప్రదానం చేసింది. ఈ సందర్భంగా వసంతరావును మంగళవారం యూనివర్సిటీలో ఉపకులపతి ఆచార్య పి.రాజశేఖర్ సత్కరించారు. ఈ సందర్భంగా ఉప కులపతి మాట్లాడుతూ.. వసంతరావు పరిశోధనలు యువతరం అధ్యాపకులకు ఆదర్శంగా నిలుస్తాయన్నారు. ప్రతి అధ్యాపకుడు బోధనా, పరిశోధన పట్ల ఆసక్తి చూపాలని సూచించారు. అవార్డు గ్రహీత డాక్టర్ వసంతరావు మాట్లాడుతూ బోధన, పరిశోధన రంగాలలో జాతీయ, అంతర్జాతీయ స్థాయి జర్నల్స్‌లో పరిశోధన పత్రాలు సమర్పించినందుకు గ్లోబల్ మేనేజ్‌మెంట్ కౌన్సిల్ తనకు ఈ అవార్డును ప్రదానం చేసిందన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణ, సీడీసీ డీన్ ప్రొఫెసర్ కె.మధుబాబు, దూరవిద్య కేంద్రం సంచాలకులు డాక్టర్ బి.నాగరాజు, నాక్ సంచాలకులు ప్రొఫెసర్ సంధ్య కోల్, విద్యా విభాగ సమన్వయకర్త డాక్టర్ పి. బ్రహ్మజీరావు, బీఈడీ కళాశాలల సమాఖ్య అధ్యక్షుడు గుండారెడ్డి, విశ్వవిద్యాలయ విద్యావిభాగ అధ్యాపకులు డాక్టర్ టి.సందీప్, డాక్టర్ రామిరెడ్డి, సిబ్బంది అనిత, వీరబాబు పాల్గొన్నారు.

బాబూ.. దళితులకు క్షమాపణ చెప్పు!

దళిత సంఘాల నాయకులు డిమాండ్


మాట్లాడుతున్న నాయకులు

మంగళగిరి: 54 మంది దళిత పేద బడుగు బలహీనవర్గాలకు ఇళ్ల స్థలాలు దక్కకుండా కోర్టుకు వెళ్లి అడ్డుకున్న చంద్రబాబు ముందుగా దళిత జాతికి క్షమాపణ చెప్పాలని దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని ఐబీఎన్ భవన్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన సమావేశంలో దళిత సంఘాల నాయకులు మాట్లాడారు. ఎస్‌డీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మాదిగాని గురునాథం మాట్లాడుతూ అన్ని రాజకీయ పార్టీలు జనాభా దామాషా ప్రకారం దళితులకు సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా బహుజన నాయకులతో కలిసి బహుజన రాజకీయ చైతన్య యాత్ర నిర్వహిస్తున్నామని తెలిపారు. బహుజన పరిరక్షణ సమితి నాయకుడు ఈపూరి ఆదామ్ మాట్లాడుతూ 54 వేల మందికి రాజధాని అమరావతిలో ఇళ్ల స్థలాలు కేటాయిస్తే రాజధానిలో దళిత పేద బడుగు బలహీనవర్గాలు ఉంటే సామాజిక సమతుల్యత దెబ్బతింటుందని కోర్టుకు వెళ్లి ఆపిన చంద్రబాబు వారిని ఓట్లు ఎలా అడుగుతారని ప్రశ్నించారు. ఎంఎస్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు సీఎం జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లిషు మీడియం ప్రవేశపెడితే కోర్టుకెళ్లి అడ్డుకున్నదెవరని నిలదీశారు. చంద్రబాబుకి టీడీపీకి దళిత బడుగు బలహీనవర్గాలను ఓట్లు అడిగే హక్కు ఎక్కడదని ప్రశ్నించారు. కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు బొలిమేర శామ్యూల్ పాల్గొన్నారు.

ఏపీ నాయీ బ్రాహ్మణ పొలిటికల్ జేఏసీ అధ్యక్షుడిగా వెంకట్


సంఘీభావం తెలియజేస్తున్న నాయకులు

నెహ్రూనగర్(గుంటూరు): ఆంధ్రప్రదేశ్ నాయీ బ్రాహ్మణ పొలిటికల్ జేఏసీ అధ్యక్షుడిగా కందుకూరి వెంకట్ ఎన్నికయ్యారు. గుంటూరు బ్రాడీపేటలో జేఏసీ ముఖ్య నాయకుల సమావేశం మంగళవారం జరిగింది. జేఏసీ ప్రధాన కార్యదర్శిగా మునగాటి రాజారావు, గౌరవ సలహాదారులుగా పి.వి.రమణయ్య, ఉడుముల్లాపురం సుబ్బారాయుడు, సభ్యులుగా భజంత్రీ రమేష్, వల్లూరు కోటేశ్వరరావు, ఆకునూరి సుబ్బారావు, నరవ పైడిరాజులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు వెంకట్ మాట్లాడుతూ రాష్ట్రంలో 13 లక్షలు పైగా ఉన్న నాయీ బ్రాహ్మణులను రాజకీయ పార్టీలు ఓటు బ్యాంకుగానే చూస్తున్నాయని విమర్శించారు.

అప్రమత్తతతో వేసవి ఎండల నుంచి ఉపశమనం

పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్



నరసరావుపేట: జిల్లాలో ఎండ తీవ్రత అధికం కావడంతో వడదెబ్బ తగిలే ప్రమాదం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ సూచించారు. మంగళవారం కలెక్టరేట్ నుంచి జిల్లా ప్రజలకు వేసవి ఉష్ణోగ్రతలపై పలు సూచనలు చేశారు. ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావం వలన గతేడాదితో పోల్చితే మార్చి నెలలోనే మూడు డిగ్రీలు ఉష్ణోగ్రత అధికంగా నమోదైందన్నారు. ఈ అధిక ఉష్ణోగ్రతలు ఏప్రిల్, మే నెలల్లో కొనసాగే అవకాశం ఉందన్నారు. ఈసారి వడగాల్పుల ప్రభావం కూడా అధికంగా ఉండవచ్చునని భారత వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిందన్నారు. ఈనెల ఒకటిన మాచర్ల మండలంలో 42.7డిగ్రీలు, వినుకొండ, నరసరావుపేట, గురజాల, కారెంపూడి, రొంపిచర్ల, నూజెండ్ల మండలాల్లో 40 డిగ్రీల నుంచి 41 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని వివరించారు. మిగిలిన మండలాల్లో 37 డిగ్రీల నుంచి 39 డిగ్రీల వరకు నమోదు అయ్యిందన్నారు. రాబోయే మూడు రోజుల్లో అన్ని మండలాల్లో 42 డిగ్రీలు, రెంటచింతలలో 43 డిగ్రీలు నమోదయ్యే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వాహణ సంస్థ తెలియచేసిందన్నారు. కావున దినసరి కూలీలు ఉదయం పూటనే పనులు పూర్తి చేసుకొని మధ్యాహ్నంలోగా ఇళ్లకు చేరాలని సూచించారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు అత్యవసరం అయితే తప్ప బయటకు రావొద్దని పేర్కొన్నారు. బయటకు రావాలంటే తప్పకుండా గొడుగు సహాయం తీసుకోవాలని సూచించారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లలు, వృద్ధులు జాగ్రత్తగా ఉండాలని, ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని కోరారు. డీహైడ్రేషన్‌కు గురికాకుండా ఉండేందుకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ఇళ్లల్లో తయారు చేసిన లస్సీ, నిమ్మకాయ నీరు, మజ్జిగ, కొబ్బరినీరు తీసుకోవాలన్నారు.

ఆగని తనిఖీల పరంపర

ఇప్పటి వరకు రూ.1,84,77,900 స్వాధీనం

గుంటూరు వెస్ట్: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో తనిఖీ బృందాలు మంగళవారం జిల్లా వ్యాప్తంగా తనిఖీలు కొనసాగించారు. ప్రవర్తనా నియమావళిని ఉల్లఘించి తరలిస్తున్న అంశాలను స్వాధీనం చేసుకున్నారు. ఇందులో భాగంగా మంగళగిరి నియోజకవర్గ పరిధిలో 19.5 లీటర్ల మద్యం విలువ రూ.6200, తాడికొండ పరిధిలో రూ.1,24,350 నగదు, గుంటూరు పశ్చిమలో పార్టీ టవల్స్, 500 కరపత్రాలు విలువ రూ.1400, తూర్పులో రూ.10.80 లక్షలు నగదు సీజ్ చేశారని కలెక్టరేట్ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. ఇప్పటి వరకు జిల్లాలో స్వాధీనం చేసుకున్న నగదు, మద్యం, వస్తువులు విలువ రూ.1,84,77,900 ఉందని పేర్కొన్నారు.

వడదెబ్బకు గురికాకుండా జాగ్రత్తలు పాటించాలి

నరసరావుపేట: ఎండ తీవ్రత పెరుగుతున్న దృష్ట్యా జిల్లాలోని ప్రజలంతా వడదెబ్బ బారిన పడకుండా తగు సూచనలు, జాగ్రత్తలు పాటించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బీ.రవి కోరారు. దీనికి సంబంధించి మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఎప్పటికప్పుడు స్థానిక వాతావరణ సమాచారం తెలుసుకుంటూ అప్రమత్తంగా ఉండాలని కోరారు. తలనొప్పి, తల తిరగటం, తీవ్రమైన జ్వరం కలిగియుండటం, మత్తు నిద్ర, కలవరింతలు, ఫిట్స్, పాక్షికంగా, పూర్తిగా అపస్మారక స్థితికి వెళితే వడదెబ్బ తగిలినట్లుగా భావించాలన్నారు. ఎండ తీవ్రంగా ఉన్నప్పుడు తెలుపు రంగు గల పలుచటి కాటన్ వస్త్రాలను ధరించాలని, నెత్తికి టోపీ, రుమాలు కట్టు కోవాలని, వీలైనంతవరకు ఇంట్లో ఉండటానికి ప్రయత్నించాలని సూచించారు. దాహం వేయకపోయినా తరచుగా నీటిని త్రాగాలని, ఉప్పు కలిపిన మజ్జిగ, గ్లూకోజు కలిసిన నీటిని త్రాగవచ్చునన్నారు. వడదెబ్బకు గురైనవారిని నీడగా ఉన్న చల్లటి ప్రాంతానికి వెంటనే చేర్చాలని తడిగుడ్డతో శరీరం రుద్దుతూ ఉండాలని సూచించారు. ఐస్ నీటిలో బట్టను ముంచి శరీరం తుడవాలన్నారు. ఇంటి నుంచి బయటకు వెళ్ళేముందు ఒక గ్లాస్ మంచి నీరు త్రాగాలని, ఎండలో నుంచి వచ్చిన వెంటనే చల్లని నిమ్మరసం, కొబ్బరినీరు, చల్లనినీరు త్రాగాలని సూచించారు. తీవ్రమైన ఎండలో బయటికి వెళ్లినప్పుడు తల తిరగటం, ఇతర అనారోగ్య సమస్యలు ఏర్పడితే దగ్గరలో వున్న వైద్యుడిని సంప్రదించి ప్రాథమిక చికిత్స పొంది వడదెబ్బ బారిన పడకుండా కాపాడుకోవాలని సూచించారు. శరీరాన్ని డీహైడ్రేషన్‌కు గురిచేసే ఆల్కహాల్, టీ, కాఫీ, కార్బొనేటెడ్ శీతల పానీయాలు మానుకోవాలని సూచించారు.

పార్టీల అభ్యర్థులు ఎన్నికల నియమావళి పాటించాలి

ఈఆర్వో, ఆర్డీఓ హెలా షారోన్


మాట్లాడుతున్న ఆర్డీఓ హెలా షారోన్

రేపల్లె రూరల్: రాజకీయ పార్టీల అభ్యర్థులు ఎన్నికల నియమావళి విధి విధానాలను తప్పనిసరిగా పాటించాలని ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్, ఆర్డీఓ హెలా షారోన్ అన్నారు. స్థానిక కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ కోడ్ అమల్లో ఉన్నందున రాజకీయ పార్టీ అభ్యర్థుల కదలికలపై ప్రత్యేక బృందాలు నిఘా ఉంచినట్లు చెప్పారు. అభ్యర్థుల ప్రచారాలలో భాగంగా నిర్వహించే ర్యాలీలు, రోడ్‌షోలకు తప్పనిసరిగా అనుమతిని పొందాలని కోరారు. బహిరంగ సభల్లో ప్రచారంలో వినియోగించే లౌడ్ స్పీకర్‌లకు అనుమతులు ఉండాలన్నారు. బైక్ ర్యాలీలో పది కంటే ఎక్కువ వినియోగించరాదని పేర్కొన్నారు. ఆయా పార్టీల కదలికలపై తమ కమిటీల నిఘా ఉంటుందని చెప్పారు. ఆయా పార్టీల అధినేతల పర్యటనల వివరాలను తమకు తెలియజేసి అనుమతులు పొందాలన్నారు. అభ్యర్థులు నిబంధనలు పాటించి ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా సహకరించాలని కోరారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ శేషాద్రి, తహసీల్దార్ రవీంద్ర పాల్గొన్నారు.

న్యాయమైన తీర్పులకు కృషి చేయాలి

న్యాయవాదులకు జిల్లా న్యాయమూర్తి పార్థసారథి సూచన


మాట్లాడుతున్న జిల్లా జడ్జి పార్థసారథి, పక్కన కాసు వెంకటరెడ్డి, బ్రహ్మారెడ్డి

నగరంపాలెం: న్యాయవాదులందరూ ఐక్యంగా ఉండి, న్యాయమైన తీర్పులకు కృషి చేయాలని జిల్లా జడ్జి పార్థసారథి సూచించారు. ఇటీవల ఎన్నికైన గుంటూరు బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గ పరిచయ కార్యక్రమంలో జిల్లా న్యాయమూర్తి పార్థసారథి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తగా ఎన్నికైన కార్యవర్గం సమన్వయంతో పనిచేయాలని కోరారు. సమస్యలెదురైతే తన దృష్టికి తీసుకువస్తే, పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జిల్లా బార్ అధ్యక్షుడు కాసు వెంకటరెడ్డి మాట్లాడుతూ నూతన కార్యవర్గం అందరికీ అందుబాటులో ఉంటుందన్నారు. కార్యక్రమంలో బార్ కౌన్సిల్ సభ్యులు వట్టిజోన్నల బ్రహ్మారెడ్డి, నాలుగు, ఐదో అదనపు జిల్లా జడ్జిలు శరత్‌బాబు, నీలిమ, జూనియర్ సివిల్ జడ్జిలు, అసోసియేషన్ మాజీ అధ్యక్షులు పాలూరి వెంకటరెడ్డి, చెరుకూరి సత్యనారాయణ, శాంతకుమార్, అసోసియేషన్ కార్యదర్శి అనురాధ, ఉపాధ్యక్షుడు గౌరీశంకర్, కోశాధికారి దేవదాస్, కార్యవర్గ సభ్యులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

ప్రలోభాలకు లోనుకాకుండా ఓటేయండి

అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ రాజకుమారి


మాట్లాడుతున్న జేసీ రాజకుమారి

తాడేపల్లిరూరల్ : ఓటు హక్కును వినియోగించుకునే వారు కుల, మత, రాజకీయ ప్రలోభాలకు లోనుకాకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, గుంటూరు జిల్లా జాయింట్ కలెక్టర్ రాజకుమారి సూచించారు. దుగ్గిరాల మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించిన సిస్టమాటిక్ ఓటర్లు ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్‌లో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆమె విచ్చేశారు. 85 సంవత్సరాల వయసు పైబడిన వారు, దివ్యాంగులకు కల్పించిన హోం ఓటింగ్ విధానంపై అవగాహన కల్పించాలన్నారు. ఓటు వేయడానికి వచ్చిన వారికి పోలింగ్ కేంద్రాల వద్ద మౌలిక వసతులు కల్పిస్తామని, 18 సంవత్సరాలు నిండిన వారు ఎవరైనా తమ ఓటు నమోదు కానట్లయితే ఫాం-6ను ఆన్‌లైన్ లేదా బూత్ లెవల్ అధికారిని కలిసి నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఓటర్లను ఉత్సాహపరుస్తూ ముగ్గుల పోటీలు, పాటల పోటీలు నిర్వహించి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు. కార్యక్రమానికి విచ్చేసిన ఓటర్ల చేత ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో, ఎటువంటి ఒత్తిడులకు ప్రభావితం కాకుండా ఎన్నికల్లో నిర్భయంగా ఓటు వేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం నైతిక ఓటింగ్ సందేశం బాగ్స్ (బూత్ లెవల్ అవేర్‌నెస్ గ్రూప్స్) ద్వారా ప్రతి ఇంటికీ చేరాలని తెలియజేశారు. దుగ్గిరాల మండలంలోని పోలింగ్ కేంద్రాలను రాజకుమారి పరిశీలించారు.

తాడికొండ విద్యుత్ కేంద్రంలో లైన్ల మరమ్మతులు

- పాత వైర్ల స్థానంలో కొత్త విద్యుత్ వైర్లు
- 30వరకు విద్యుత్ సరఫరాలో స్వల్ప అంతరాయం
- ఏపీ ట్రాన్స్‌మిషన్ కార్పొరేషన్ పర్యవేక్షక ఇంజినీర్ శ్రీధర్

గుంటూరు ఈస్ట్: వేసవిలో వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించేందుకు 220 కేవీ తాడికొండ నుంచి 132 కేవీ, తాడేపల్లి ఉప కేంద్రానికి వచ్చే పవర్ లైన్‌కు పాత వైర్లు స్థానంలో కొత్త వైర్లు ఏర్పాటు చేస్తున్నట్లు ఏపీ ట్రాన్స్‌మిషన్ కార్పొరేషన్ పర్యవేక్షక ఇంజనీర్ శ్రీధర్ మంగళవారం తెలిపారు. ఈనెల 3 నుంచి 30వ తేదీ వరకు ప్రతిరోజూ ఉదయం 6 నుంచి సాయంత్రం 5 గంటల వరకు లైన్ల మార్పిడి పనులు చేయడం జరుగుతోందన్నారు. దీనివల్ల విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా గుంటూరు 132 కేవీ సబ్ స్టేషన్ నుంచి ప్రత్యామ్నాయ లైన్ల ద్వారా విద్యుత్ సరఫరా జరుగుతోందన్నారు. అయితే 33 కేవీ మంగళగిరి, నంబూరు, పెదకాకాని, మానస సరోవరం, ఆటోనగర్, పరిసర ప్రాంతాల్లో కొన్ని సమయాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతోందన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

రైతులూ.. తక్‌పట్టీ వెంట తీసుకెళ్లండి

- కమిషన్ వ్యాపారులు అందజేస్తారు
- మిర్చి రైతులకు మార్కెటింగ్ శాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు శ్రీనివాసరావు సూచన

కొరిటెపాడు (గుంటూరు): ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున గుంటూరు మార్కెట్ యార్డులో మిర్చి అమ్ముకుని నగదు రూపంలో తీసుకొని వెళ్లే రైతులు తప్పనిసరిగా సంబంధిత మిర్చి కమీషన్ వ్యాపారి వద్ద తక్‌పట్టి అడిగి తీసుకువెళ్లాలని మార్కెటింగ్ శాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు, యార్డు ఉన్నత శ్రేణి కార్యదర్శి కాకుమాను శ్రీనివాసరావు మంగళవారం ఒక ప్రకటనలో సూచించారు. గత వారం రోజులుగా రైతుల సొమ్మును అధికారులు స్వాధీనం చేసుకుంటున్నట్లు మార్కెట్ కమిటీ వారి దృష్టికి వచ్చిందన్నారు. ఎన్నికల షెడ్యూలు వెలువడిన దృష్ట్యా నిబంధనలు అనుసరించి ఆధారం లేకుండా రూ.50 వేలు పైబడి నగదును తీసుకువెళ్లడం కోడ్ ఉల్లంఘన కిందకు వస్తుందని వెల్లడించారు. రైతులు మార్కెట్ యార్డులో తమ ఎండు మిర్చిని అమ్ముకొని నగదు రూపంలో తీసుకొని వెళ్లే సమయంలో కమీషన్ వ్యాపారి నుంచి తప్పనిసరిగా తక్‌పట్టిని పొందిన తర్వాతనే నగదును తీసుకువెళ్లాలన్నారు. దీంతో సదరు నగదుకు ఆధారంగా తక్‌పట్టి ఉపయోగపడుతుందని తెలియజేశారు.

మున్నంగిలో ఇసుక తవ్వకాలు నిలిపివేయండి

సబ్ కలెక్టర్ ప్రఖర్‌జైన్ ఆదేశం


విచారణ చేస్తున్న తెనాలి సబ్ కలెక్టర్ ప్రఖర్‌జైన్

మున్నంగి(కొల్లిపర): మున్నంగి కృష్ణానది వద్ద ఇసుక తవ్వకాలను నిలిపివేయాలని సబ్ కలెక్టర్ ప్రఖర్‌జైన్ ఆదేశించిరు. మంగళవారం ఆయన మున్నింగిలోని నది తీరాన్ని డీఎస్పీ రమేష్, సీఐ వెంకటేశ్వర్లు, తహసీల్దారు శ్రీనివాసులతో కలసి పరిశీలించి నాలుగు రోజుల క్రితం జరిగిన దాడులపై ఇరువర్గాలను పిలిపించి విచారించారు. ఇసుక తవ్వకాలు నిలిపివేయాలని, లేని పక్షంలో ఇలాంటి గొడవలు ఎక్కువ జరిగే అవకాశాలున్నాయని ఇరువర్గాలు అధికారులకు స్పష్టం చేశాయి. అనంతరం సబ్ కలెక్టర్ మాట్లాడుతూ గొడవలు అయిన విధానం బట్టి రీచ్‌ని మళ్లీ ప్రారంభిస్తే గొడవలు జరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో ఎన్నికలు పూర్తయ్యే వరకు రీచ్‌లో ఎటువంటి తవ్వకాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ముగ్గురి అరెస్ట్

కొల్లిపర: మండల పరిధిలోని మున్నంగి గ్రామంలో కరకట్ట వద్ద ఇసుక రీచ్ సమీపంలో దాడి కేసులో ముగ్గురిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ ఆర్ రవీంద్రరెడ్డి మంగళవారం తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం మున్నంగి ఇసుక రీచ్ లో ఇసుక తరలింపు విషయంలో అదే గ్రామానికి ఎస్సీ వర్గానికి చెందిన ఇరువర్గాలు శుక్రవారం సాయంత్రం పరస్పర దాడులు చేసుకున్నాయి. ఈ దాడుల్లో వేమూరి బాలరాజు, వేమూరి అశోక్ , వేమూరి రాజేష్ లకు గాయాలయ్యాయి. దీనిపై కేసు నమోదు చేసి నిందితులైన వేమూరి మోషే, వేమూరి చింతయ్య, యలమాటి సంజయ్యలను అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరుపరిచినట్లు వెల్లడించారు.

కాయర్ ఇండస్ట్రీలో భారీ అగ్ని ప్రమాదం

వినుకొండ టౌన్: పట్టణంలోని వెల్లటూరు రోడ్డులో గల నాగలక్ష్మి కాయర్ ఇండస్ట్రీలో మంగళవారం భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. సమాచారం అందిన మేరకు స్థానిక అగ్నిమాపక శాఖ అధికారులు సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తీసుకువచ్చేందుకు ప్రయత్నించారు. ఆస్తి నష్టం భారీగా ఉండవచ్చునని అధికారులు భావిస్తున్నారు. సంఘటనపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.